## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హ్జ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3

సంచిక 48

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

29 నవంబర్ 2018, 20 రబిఉల్ అవ్వల్ 1440, హి.ఖ, 29 నబూవ్వత్ 1397, హి.శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوا اتَّقُوا اللّٰہَ وَذَرُوۡا مَا بَقِیَ
مِنَ الرِّبٰۤوا اِنۡ کُنۡتُمۡ مُّؤۡمِنِیۡنَ ○ فَاِنۡ لَّمۡ
تَفۡعَلُوۡا فَاۡذَنُوۡا بِحَرۡبٍ مِّنَ اللّٰہِ وَرَسُوۡلِہٖ

''ఓ విశ్వాసులారా! మీరు (నిజముగా) విశ్వాసులే అయినచో అల్లాహ్‌కు భయపడుము. వడ్డీని నిశ్శేషముగా వదిలి పెట్టుము. మీరు ఇట్లు చేయనిచో అల్లాహ్‌తో అతని ప్రవక్తతో యుద్ధము చేయవలసి వచ్చునని తెలుసు కొనుడు. **(బఖ్రహ్ : 279-280)**

సయ్యదినా హ్జ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**ఒకవేళ ఏదేని హదీస్ బలహీనముగా ఉన్నను, అది ఖుర్ఆన్‌కు అనుకూలముగా ఉన్నచో అట్టి హదీస్‌ను స్వీకరించుము. ఎందుకనగా ఖుర్ఆన్ దానిని బలపరుస్తుంది. ఒకవేళ ఏదేని హదీస్ భవిష్యవాణి రూపంలో ఉండి, హదీస్ వెల్లడించు వారి దృష్టిలో బలహీనముగా ఉన్నచో అట్టి హదీస్ మీకాలంలో లేదా మీకన్న ముందు కాలంలో పూర్తి గావించబడినచో అట్టి హదీస్‌ను సత్యమైనదని విశ్వసించుము.**

**ఉపదేశము: హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

పవిత్ర ఖుర్ఆన్ తరువాత సున్నత్‌యే ముసల్మానులపై చాలా పెద్ద ఉపకారం చేసింది. అల్లాహ్ మరియు అతని ప్రవక్త నిర్వాహణ బాధ్యతలు కేవలం ఈ విధాలుగానే ఉండేవి. ఒకటి అల్లాహ్ ఖుర్ఆన్‌ను అవతరింపజేసి ప్రాణకోటికి తన వాక్కుల ద్వారా తన ఆకాంక్షను తెలియ జేసాడు. ఇది దేవుని విధి ధర్మం. దేవుని వాక్కును ఆచరణ రూపంలో ఆచరించి చూపుతూ ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించడం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బాధ్యత. కావున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వాక్కులను ఆచరించి చూపెను. తమ సాంప్రదాయమునకు అనుగుణముగా అనగా ఆచరణల ద్వారా సందిగ్ధమైన మరియు క్లిష్టమైన సమస్యలకు పరిష్కారం చూపిరి. అంతేగాని హదీస్‌ల ద్వారా పరిష్కారం చూపరనడం అర్థరహితం. ఎందుకనగా హదీసులు వెలుగులోకి రాక ముందే ఇస్లాం భూమండలంపై స్థిరపడింది. హదీస్‌లు వెలుగులోకి రానంత కాలం ప్రజలు నమాజ్‌లే సల్పలేదా?, జకాత్ చెల్లించలేదా?, హజ్ చేయలేదా?. లేక హలాల్ (అనుమతి), హరామ్ (నిషేదం) ను గూర్చి అవగాణ లేకుండిరా ఏమిటి?. మూడవ మార్గదర్శకము హదీస్. ఎందుకనగా చాలా వరకు ఇస్లాం చరిత్రను, సుగుణాలను, ధార్మిక విషయాలను హదీస్‌లు వివరణాత్మకముగా వెల్లడించాయి. హదీస్‌ల యొక్క గొప్ప ప్రయోజనమేమిటనగా, అవి ఖుర్ఆన్ మరియు సున్నత్‌లకు సేవకుడి స్థాయిని కలిగి యున్నాయి. యూదులు తమ హదీస్‌లను గూర్చి చెప్పుకున్నట్లుగా ఖుర్ఆన్ ప్రాముఖ్యత గుర్తేరుగని వారు హదీస్‌లను ఖాజియే ఖుర్ఆన్ (ఖుర్ఆన్‌కు న్యాయాధిపతి) అని ప్రచారం చేస్తూంటారు. కాని మేము మాత్రం హదీస్‌లను ఖుర్ఆన్ మరియు సున్నత్‌లకు సేవకుడిగానే నిర్ధారిస్తాము. సేవకులు ఉన్నప్పుడే యజమాని గొప్పతనం పెరుగు తుండడం సహజం. ఖుర్ఆన్ దేవుని వాక్కు, సున్నత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణలు. హదీస్ సున్నత్‌కు ఒక నిర్థిష్ట సాక్ష్యం. అంతేగాని హదీస్‌ను ఖాజియే ఖుర్ఆన్ అనడం ముమ్మాటికి తప్పు. నవూజుబిల్లాహ్. నమ్మకంతో పొందుపర్చిన హదీస్‌లు ఎన్నడు ఖుర్ఆన్‌కు న్యాయధికారి కాలేవు. అవి కేవలం ఆధారమును చూపుటకే గలవు. ఖుర్ఆన్ మరియు సున్నత్ చేయవలసిన పనిని చేసి చూపినవి. హదీస్ కేవలం అందుకు సాక్ష్యము మాత్రము. అలాంటిది హదీస్ ఏ విధముగా ఖుర్ఆన్‌పై న్యాయాధికారిగా ఉంటుంది. ఈ పొందుపర్చబడిన న్యాయాధికారి వెలుగులోకి రాకముందే ఆ కాలంలో ఖుర్ఆన్ మరియు సున్నత్‌లు మార్గదర్శకం చేశాయి. కావున హదీస్‌ను ఖాజియే ఖుర్ఆన్ అనకుము. కాని ఖుర్ఆన్ మరియు సున్నత్‌లకు సాక్ష్యం హదీస్ అని అనుము. మొత్తానికి సున్నత్ అనగా ఆ౦ హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులను నడిపించిన మార్గము. వంద, నూటయాబై సంవత్సరముల తరువాత పుస్తకాలలో పొందుపర్చిన విషయాలు సున్నత్ కాబడవు. వాటిని హదీస్‌లని అంటారు. సత్పురుష ముసల్మానుల ఆచరణ రూపంలో ఆది నుండి కొనసాగుతూ వచ్చిన కార్యరూప ఉదాహరణకు మారుపేరుయే సున్నత్. ఇందుకై వేలాది ముసల్మానులు అనుసరిస్తూ వచ్చారు. హదీస్‌లలోని అధిక భాగం నమ్మకముపైనే పొందుపర్చ బడినప్పటికి ఖుర్ఆన్ మరియు సున్నత్‌లకు వ్యతిరేకముగా లేనిచో ఆచరణకు యోగ్యమైనది, ఖుర్ఆన్ మరియు సున్నత్‌ను బలపర్చునది. ఇస్లామీయ అనేక సమస్యలకు తగిన పరిష్కార సంపద అందులో గలదు. కావున హదీస్‌ను గౌరవించక పోవడమనగా ఇస్లాం యొక్క ఒక అవయవమును కోసివేయడమనే అర్థం. హా౦ ఒకవేళ ఒక హదీస్ ఖుర్ఆన్ మరియు సున్నత్‌కు భిన్నముగా ఉన్నచో లేదా ఖుర్ఆన్ మరియు సున్నత్‌కు అనుకూలముగా ఉన్న హదీస్‌కు భిన్నముగా ఉన్నచో అనగా ఉదా॥ సహి బుఖారిలో గల హదీస్‌కు భిన్నముగా ఏదేని హదీస్ ఉన్నచో అట్టి హదీస్‌లు ఆమోదయోగ్యము కావు. ఎందుకనగా ఒకవేళ ఆ హదీస్‌ను ఆమోదించినచో ఖుర్ఆన్ మరియు ఖుర్ఆన్‌కు అనుకూలముగా ఉన్న హదీసులన్నింటిని రద్దు చేయవలసి యుండును. ఇలా చేయుటకు మరియు ఖుర్ఆన్, సున్నత్‌కు భిన్నముగా ఉన్నవేగాకా, ఖుర్ఆన్ మరియు సున్నత్ అనుకూలముగా ఉన్న హదీస్‌లకు కూడ భిన్నముగా ఉన్న హదీస్‌ను విశ్వసించుటకు ఏ సత్పుర్షుడు కూడ సిద్దముగా ఉండడని నాకు తెలుసు. మొత్తానికి హదీస్‌లను గౌరవించుము. వాటి నుండి ప్రయోజనము పొందుము. అవి ఆ౦ హ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంవైపు సూచించబడినవి. ఖుర్ఆన్ మరియు సున్నత్ వాటిని తిరస్కరించనంత వరకు నీవుకూడ వాటిని తిరస్కరించకుము. పైగా వాటిని కదిలించకుండా, వాటిని ప్రక్కకు పెట్టకుండా, వాటిని ఆచరించకుండా, వాటిని వదిలి వేయకుండ ఉండునట్లుగా అహదీసే నబ్వీయాను అనుసరించుము. నిదర్శనముగా నీవద్ద అందుకు తగిన హదీస్ కూడ ఉండవలెను. కాని ఖుర్ఆన్ తెలుపునట్టి విషయాలకు పూర్తి భిన్నముగా ఏదేని హదీస్ ఉన్నచో దాని ఆంతర్యమును అర్థం చేసుకొనుటకు శోధించుము. బహుశా నీవు అర్థం చేసుకోవడంలోనే పొరపాటుపడి ఉండవచ్చును. ఒకవేళ ఆ పొరపాటు ఏ విధముగాను దూరం కానిచో అది రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పనది కాదని అట్టి హదీస్‌ను నీవు వదిలివేయుము. ఒకవేళ ఏదేని హదీస్ బలహీనముగా ఉన్నను, అది ఖుర్ఆన్‌కు అనుకూలముగా ఉన్నచో అట్టి హదీస్‌ను స్వీకరించుము. ఎందుకనగా ఖుర్ఆన్ దానిని బలపరుస్తుంది. ఒకవేళ ఏదేని హదీస్ భవిష్యవాణి రూపంలో ఉండి, హదీస్ వెల్లడించు వారి దృష్టిలో బలహీనముగా ఉన్నచో అట్టి హదీస్ మీకాలంలో లేదా మీకన్న ముందు కాలంలో పూర్తి గావించబడినచో అట్టి హదీస్‌ను సత్యమైనదని విశ్వసించుము.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 61-63)**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-** (సవరణ తరువవాత కిస్తీయే నూహ్)

ఈ ఆంశ ప్రస్తావన తరువాత నేను మరల మీకు తెల్పునదేమనగా, బహిరంగముగా మేము బైఅత్ (ప్రమాణము) చేసినామని మీరు భావించకుము. బహిరంగానికి ఏ మాత్రం ప్రాధాన్యతలేదు. అల్లాహ్ మీ మనోభావాలను ఎరుగును. అందుకు అనుగుణముగానే మీతో వ్యవహరించును. శ్రద్ధ వహించుడు. ఈ సత్యమును మీకు తెల్పి నేను సందేశ చేరివేత బాధ్యత నుండి విముక్తుడ నగుచున్నాను. పాపమొక పాషాణము, దానికి అలవాటు పడకుము. ఈశ్వర కృతఘ్నత ఒక దుర్మరణం. దాని నుండి రక్షింపబడుము. మీకు బలము చేకూరుటకు ప్రార్థించుము. ప్రార్థించునప్పుడు సర్వాధికారములు అల్లాహ్‌కేనని భావించని వాడు నా వర్గములోని వాడు కాదు. బూటకాలను, కపట మోసాలను వీడనివాడు నా వర్గములోని వాడు కాడు, ప్రపంచ భోగభాగ్యాల యందు మునిగి పరలోకమును పూర్తిగా విస్మరించినవాడు నా వర్గములోని వాడు కాడు. ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నివ్వనివాడు నా వర్గములోని వాడు కాదు. మధ్యపానము, జూదము, కామము, లంచము మొదలగు వ్యసనాలన్నింటి నుండి ప్రాయశ్చిత్తం చేయనివాడు నా వర్గములోని వాడు కాడు, ఐదు పర్యాయముల ప్రార్ధనలను నియమ నిబంధనల ప్రకారము సలుపనివాడు నా వర్గములోని వాడు కాడు. ప్రార్ధనలు చేయనివాడు వినయ విధేయతలతో అల్లాహ్‌ను ధ్యానించనివాడు నా వర్గములోని వాడు కాడు. తమపై చెడు ప్రభావంను దాల్చు చెడు మిత్రులను విడని వాడు నా వర్గములోని వాడు కాడు. తమ తల్లిదండ్రులను గౌరవించనివాడు, పవిత్ర ఖుర్ఆన్‌కు ఆదేశాలకు విరుద్దము కాని, నిషేదింపబడని వారి సూచనలను, మాటలను విననివాడు, వారు జీవించు వరకు వారి సేవ చేయనివాడు నావర్గములోనివాడు కాడు. తమ భార్యతో, ఆమే బంధుమిత్రువులతో ఆప్యాయత, అనురాగాలతో వ్యవహరించని వాడు నా వర్గములోని వాడు కాడు. తమ ఇరుగు పొరుగు వారిని చిన్నచిన్న ఆనందాల నుండి దూరం చేయువాడు నా వర్గములోని వాడు కాడు. కపటము నుపయోగించి నిందితుని క్షమించగోరని వాడు నా వర్గములోని వాడు కాడు. భార్యను మోసం చేయు భర్త, భర్తను మోసంచేయు భార్య నా వర్గములోని వారు కారు. బైఅత్ సందర్భమున చేసిన వాగ్ధానమును ఏ విధముగానైన ఉల్లంఘించిన వాడు నా వర్గములోని వాడు కాడు. నన్ను మసీహ్ మౌవూద్, మహ్ది మౌవూద్‌గా నమ్మని వాడు నా వర్గములోని వాడు కాడు. ధర్మబద్ధమైన అంశాలలో నన్ననుసరించని వాడు నా వర్గములోని వాడు కాడు. వ్యతిరేక వర్గీయుల సమావేశాలలో కూర్చొని వారి మాటలు విని తలలూపు వాడు నా వర్గములోని వాడు కాడు. పతితుడు, అబద్దమాడు వాడు, త్రాగుబోతు, దొంగ, జూదరి, హంతకుడు, నమ్మకద్రోహి, లంచగొండి, అన్యాయుడు, మోసగాడు, వారి సహచరుడు, తన సోదర, సోదరీమనులను అపనిందలకు గురి చేయువాడు, తమ దుష్కార్యములపై పశ్చత్తాప పడనివాడు, చెడు సహవాసములను వీడని వాడు నా వర్గములోని వాడు కాడు. ఇవన్నియు విషపూరితములు. వీటిని మ్రింగి మీరెలాగు బ్రతకలేరు. కాంతులు, అంధాకారములు ఒక చోట ఉండ లేవు. సహృదయులకు లభించు శుభములు అల్లాహ్‌తో కపటమాడు వాడు సమస్యలను సృష్టించువాడు పొందలేడు. తమ హృదయాలను పరిశుద్ధపర్చుకొను వారు ఎంతటి అదృష్టవంతులు. వారు తమ హృదయాలను అన్ని రకాల మలినాల నుండి శుభ్రం చేసుకొందురు. తమ దైవంతో వినమ్రతతో కూడిన ప్రతిజ్ఞను చేయుదురు. ఎందుకనగా వారు ఎన్నటికి వృధా చేయబడరు. అల్లాహ్ కూడ వారిని ఎన్నడు అప్రతిష్టపాలు చేయడు. ఎందుకనగా వారు అల్లాహ్ దాసులు. అల్లాహ్ వారి ప్రభువు. వారు అన్ని రకాల ఆపదల నుండి కాపాబడుదురు. వారిని అంతమొందించాలని ప్రయత్నించు శత్రువు మూర్ఖుడు. ఎందుకనగా వారు అల్లాహ్ సన్నిధిలో నున్నవారు. అల్లాహ్ వారి సహాయకుడు. అల్లాహ్‌ను విశ్వసించిన వాడెవడు?. ఇట్టివారే అల్లాహ్‌ను విశ్వసించువారు. అదే విధముగా ఒక మోసగాడిని, కపటుడిని, జిత్తులమారిని గురించి చింతించువాడు కూడ అవివేకుడు. ఎందుకనగా వాడు స్వయముగా నాశనమగును. భూమ్యాకాశములను సృష్టించినప్పటి నుండి అల్లాహ్ సజ్జనులను, పుణ్యాత్ములను నాశనము చేయుట ఎన్నడు జరుగలేదు. వారి కొరకు గొప్ప గొప్ప కార్యములు చేసి చూపెను. నేడు కూడ చేసి చూపును. అల్లాహ్ గొప్ప విశ్వాస పాత్రుడు. విశ్వాస పాత్రుల కొరకు అతడు అద్భుత కార్యములొనరించును. ప్రపంచము వారిని కబళించగోరును. శత్రువులు వారిని కోపగించుకొందురు. కాని వారి మిత్రుడు వారిని ప్రతి సంహారక కార్యము నుండి రక్షించును. అన్ని రంగాలలో వారికి జయమును ప్రసాదించును. అతని సాన్నిహిత్యంను వీడని వాడు ఎంతటి పుణ్యాత్ముడు. అదృష్టవంతుడు. మేము అతనిని విశ్వసించితిమి. మేము అతనిని గుర్తించితిమి. సర్వ ప్రపంచమునకు అతడే సర్వాధికారి. అతడే నాపై సువార్త వాణిని అవతరింపజేసెను. నా కొరకు గొప్ప సంకేతములను చూపెను. ఈ కాలమునకు నన్ను మసీహ్ మౌవూద్‌గా పంపించినదతడే. అతడు తప్ప మరో దైవం ఆకాశము నందు గాని, భూమి యందు గాని లేడు. అతనిని విశ్వసించని వాడు శుభములకు దూరమై ఆపదలలో చిక్కుకొని పోవును. మేము మా దేవుని ప్రకాశవంతమైన సువార్త వాణిని పొందితిమి. ప్రపంచ దేవుడతడేనని మేము గుర్తించితిమి, చూచితిమి. అతడు తప్ప మరొక దైవం లేదు. మేము గుర్తించిన అల్లాహ్ ఎంతో శక్తి మంతుడు. చిరకాలుడు, సర్వాధికారములు గలవాడు. అతని గ్రంథము, వాగ్దానమునకు విరుద్ధముగా వున్నవి తప్ప అతనికి అసాధ్యమైనదేమియును లేదు. కనుక తానూహించి సృష్టించిన శాసనాలనవలంభించు ప్రకృతి ప్రియుల వలే మీరు ప్రార్థించకుము. వాటిని అల్లాహ్ గ్రంథము ధృవీకరించ లేదు. వారు ధిక్కరించబడిన వారు. వారి ప్రార్ధనలు ఎన్నడూ స్వీకరించబడవు. వారు అంధులు, దృష్య శక్తిని కోల్పోయిన వారు, వారు మృతులు, సజీవులు కారు. దేవుని ముందు తాము ఏర్పర్చుకున్న సిద్ధాంతాలను ప్రవేశపెట్టెదరు. మరియు అతని అసాధారణమైన శక్తులకు హద్దులు నిర్ధేశిస్తారు. అతనిని బలహీనుడిగా భావిస్తుంటారు. కావున వారి స్థితిగతుల ప్రకారము వారితో వ్యవహరించబడును. నీ అల్లాహ్ సర్వ శక్తిమంతుడని విశ్వసించి నీవు ప్రార్థించినప్పుడే నీ ప్రార్థన స్వీకరించబడును. మేము చూసిన అద్భుతాలను నీవు చూడగలవు. మా సాక్ష్యము అనుభవ పూరితము. కట్టుకథ కానేకాదు. అల్లాహ్‌ను సర్వశక్తిమంతుడని భావించని వాడు, అతని దృష్టిలో ప్రకృతి సిద్ధాంతాలను వ్యతిరేకించువాడు ఆపదలలో చిక్కుకొనినప్పుడు అతనికి దుఆ చేయాలనే ఆలోచన కలుగడం చోద్యము కాదా?, అట్టి వ్యక్తి దుఆ స్వీకరించబడునా?. కావున ఓ సజ్జనుడా! నీ వట్లు చేయకుము. లెక్కించలేని నక్షత్రములను స్థంభము లేకుండా వ్రేలాడగట్టిన వాడు, భూమ్యాకాశములను శూన్యము నుండి పుట్టించినవాడే నీ అల్లాహ్. నీ కార్యమెనర్చుట అతనికి సాధ్యము కాదని నీవు ఊహింతువా? (7) నీ ఊహయే నిన్ను నష్టపర్చును. మన అల్లాహ్‌లో అనన్య అద్భుతాలు గలవు. కాని అతనిని నమ్మి విశ్వాసపాత్రులైన వారే వాటిని చూడగలరు. అతడు శక్తిమంతుడని నమ్మని వారికి, విశ్వాసపాత్రులు కాని వారికి, అతనితో సంబంధములేని వారికి అతడు అద్భుతాలు, మహిమలు చూపడు. సర్వాధికారుడు, శక్తి మంతుడైన ఒక దైవమున్నదని తెలియని వాడు ఎంతో దురదృష్టవంతుడు. మన అల్లాహ్‌యే మన స్వర్గము . మన సర్వానందములు మన అల్లాహ్ యందే గలవు. ఎందుకనగా మేమతనిని తిలకించితిమి. అందములన్నియు అతనిలో పొందితిమి. ఈ సంపత్తిని ప్రాణాలు అర్పించైనా పొందవచ్చును. ఈ ముత్యమును సర్వస్వము ధారపోసైన కొనవచ్చును. ఓ దురదృష్టవంతులారా! ఈ చెలిమ వైపు పరుగెత్తుము, ఇదియే మీ దాహము తీర్చును. ఇది జీవనమిచ్చు చెలిమ, ఇదియే మిమ్ము రక్షించును. నేనే మి చేయవలయును?, ఈ శుభవార్తను ప్రజల హృదయాలలో నాటుటకు నేను ఏ విధానమును ఎంచుకోవలెను?. ఇతడే మీ అల్లాహ్! అని ప్రజలు ఆలకించుటకు, తెలుసుకొనుటకు నేను ఏ విధముగా చాటించవలెను?. ప్రజలు ఆసక్తితో వినుటకు నేను వారి చెవులకు ఏ విధమైన చికిత్స చేయవలెను?.

మీరు అల్లాహ్‌కు అంకితమైనచో నిశ్చయముగా అల్లాహ్ కూడ మీవాడగునని విశ్వసించుము. మీరు నిద్రించినచో మీ కొరకు అతడు జాగరణ చేయును. శత్రువులను మీరెరుగరు, కాని అతడేరుగును. వారి యుక్తులను భంగ పరుచును. (10వ పేజిలో చదువుము).

# జుమా ప్రసంగము

తమను తాము అహ్మదీయులుగా ప్రకటించుకొను స్త్రీ, పురుషులెవరైన కూడ కేవలం వారు మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను నమ్ముతామని, వారి ప్రకటనను నమ్ముతామని ప్రకటించున్నంత మాత్రాన వారు నిజమైన అహ్మదీగా గుర్తించబడలేరు. ఒక స్వచ్ఛమైన అహ్మదీగా గుర్తించబడుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని నియమములను విధించిరి. పలు బాధ్యతలను మోపిరి. కొన్ని కర్తవ్యములను సూచించిరి. వాటిని పాటించి, వాటిని నిర్వహించినప్పుడు మాత్రమే యదార్థముగా మీరు నా జమాఅత్‌లో పరిగణించబడుతారు.

" బైఅత్ అనగా అల్లాహ్ తఆలాకు తన ప్రాణము అప్పగించుట. అనగా నేడు మనము మన ప్రాణాలను అల్లాహ్ తాలా హస్తములకు విక్రయించితిమి." అనుచరులు ఎంతటి పవిత్రతను అలవర్చుకున్నారో ఒక్కసారి చూడండి. వారు కేవలం దేవుని కోసం సంవత్సరాలదే గాకుండా తరాల నుండి కొనసాగు శత్రుత్వములను ప్రేమానురాగము, ఆప్యాయత, సోదరభావములో మార్చుకొనిరి. అంతేగాని కొన్ని నిమిషాల పగలు, ప్రతీకారాల కోసం మస్జిద్‌కు రావడంను వీడలేదు. తమ ప్రాణాలను విక్రయించునప్పుడు వారు పూర్తిగా అజ్ఞానులు. ఫలితముగా విజ్ఞానులయ్యారు, విజ్ఞానుల నుండి దైవజనులుగా మారినారు. నేటి నుండి మనదంటూ ఏమియు లేదు సర్వము అల్లాహ్‌దే అని నానుడిని మనస్ఫూర్తిగా ఆచరించారు. అన్యారాధనను వీడినప్పుడు రహస్య అన్యారాధన నుండి కూడ దూరముండుటకు ప్రయత్నించిరి.

కొందరు అన్యారాధన స్థాయిలో వర్తమాన ఖలీఫాకు అతి ఉన్నతమైన స్థానమిచ్చుచున్నారని ఒకరు నాతో అన్నారు. ప్రపంచములో అన్యారాధనను అదృశ్యము చేయుటకే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అవతరించియుండిరి. కనుక వారి నిజమైన ఉత్తరాధికాదిత్వము ఎటువంటి అన్యారాధనను ప్రోత్సహించు లేదా పెంచుటకు ఆస్కారమిచ్చుట ఎట్టి పరిస్థితిలో సంభవము కాదు. అన్యారాధనను అంతమొందించి, దైవ ఏకత్వమును స్థాపించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఏ లక్ష్యముతో వచ్చిరో దానిని పూర్తి చేయుటయే ఖిలాఫత్ ప్రాథమిక కర్తవ్యము.

ఒక స్వచ్ఛమైన అహ్మదీ అగుటకు అన్ని రకాల హింంస నుండి దూరముండాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రత్యేకంగా సూచించిరి. వారిట్లనిరి. "నా వారని అనిపించుకోవాలంటే ఎలాంటి దుష్టత్వము, హింస, పీడనము, మోసపు ఆలోచన హృదయములో రాకూడదు."

వినయంను ప్రదర్శించవలెనని మనకు బోధించడం జరిగింది. సమానత్వంను పాటించవలెనని బోధించడం జరిగింది. గర్వమును ప్రదర్శించకూడదని, పొగరును వీడవలెనని మనకు బోధించడం జరిగింది. దీనిపై ప్రతి ఒక్కరు ఆచరించవలెను. ముస్లిమేతర దేశాలలో నల్లజాతికి తెల్లజాతి అని భేదభావములు చూపుదురు. నేడు కొందరు తెల్లజాతి వారు, తెల్లజాతి వారికి ఉన్నటువంటి తెలివి తేటలు, శక్తులు నల్లజాతి వారికి లేవని ప్రకటనలు చేస్తున్నారు. ఇది కూడ వారి గర్వమునకు నిదర్శనము. ప్రతి అహ్మదీ దీని నుండి దూరముండవలెను.

అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత ఏ విధముగా వారు తమలో ఒక మార్పును ఏర్పర్చుకున్నారనే విషయముపై నేను అనేక దేశాలలోని నూతన అహ్మదీయుల సంఘటనలను ప్రస్తావిస్తుంటాను. ఆధ్యాత్మికముగా , ఆచరణాత్మకముగా కూడ పరివర్తనం చెందుతున్నారు. ప్రార్థనలవైపు ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారు. ధన త్యాగాలకు గల ప్రాముఖ్యతను కూడ అర్థం చేసుకుంటున్నారు. వారు పేదవారైనను అల్లాహ్ తాలా వారికి ఆర్థిక పరముగా శుభములను చేకూర్చుతున్నాడు. ఫలితముగా వారు తమ విశ్వాసంలో స్వచ్ఛతతో అభివృద్ధి చెందుతున్నారు.

ఈ వాస్తవికతను అర్థము చేసుకొని దానిని పాటించుటకు అన్ని విధాలుగా ప్రయత్నించినప్పుడే మనం అహ్మదీయులగుట వలన ప్రయోజనము కలుగును.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 02 నవంబర్ 2018 ( 02 నబువ్వత్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

తమను తాము అహ్మదీయులుగా ప్రకటించుకొను స్త్రీ, పురుషులెవరైన కూడ కేవలం వారు మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను నమ్ముతామని, వారి ప్రకటనను నమ్ముతామని ప్రకటించున్నంత మాత్రాన వారు నిజమైన అహ్మదీగా గుర్తించబడలేరు. ఒక స్వచ్ఛమైన అహ్మదీగా గుర్తించబడుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొన్ని నియమములను విధించిరి. పలు బాధ్యతలను మోపిరి. కొన్ని కర్తవ్యములను సూచించిరి. వాటిని పాటించి, వాటిని నిర్వహించినప్పుడు మాత్రమే యదార్థముగా మీరు నా జమాఅత్‌లో పరిగణించబడుతారు. కావున అహ్మదీగా గుర్తింపబడుటకు కేవలం విశ్వాసములను మార్చుకున్నంత మాత్రాన సరిపోదు. లేదా మా తల్లిదండ్రులు అహ్మదీయులు కావున మేము కూడ అహ్మదీయులమే అని ప్రకటించున్నంత మాత్రాన సరిపోదు. లేదా నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటలను స్వచ్ఛమైనవని నమ్మాను కావున నేను అహ్మదీయుడిని అని చెప్పుకోవడం కూడ సమంజసం కాదు. విశ్వసించినంత మాత్రమున ఒక విధముగా ఒక వ్యక్తి తనను తాను అహ్మదీయుడుగా ప్రకటించుకోవచ్చును. కాని కార్యరూప అహ్మదీగా గుర్తింపబడుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక అహ్మదీతో ఆశించిన విషయములన్నిటిని తమ సర్వ శక్తి యుక్తులను ఉపయోగించి ఆచరించుట తప్పనిసరి. ఒకవేళ వారు తమ సర్వ శక్తి యుక్తులను ధారపోసి వాటిని అనుసరించుటకు ప్రయత్నించనిచో అట్టివారి ప్రకటనలు కేవలం పదాల ఉచ్చరణయేనని, నోటి మాటలేనని వారు (అ) ఎంతో స్పష్టముగా ఈ విషయాన్ని తెలియజేసినారు. కావున ఈ విషయాన్ని తెలియజేస్తూ వారిట్లు తెల్పిరి.

" బైఅత్ అనగా అల్లాహ్ తఆలాకు తన ప్రాణము అప్పగించుట. అనగా నేడు మనము మన ప్రాణాలను అల్లాహ్ తాలా హస్తములకు విక్రయించితిమి."

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 29, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

కావున ఇది సామాన్యమైన పని కాదు. ఒక వస్తువును మనము మరొకరికి విక్రయించినప్పుడు దానిపై మనకెలాంటి హక్కుండదు. ఎవరికైతే మనం ఆ వస్తువును విక్రయిస్తామో ఆ వస్తువుకు వారే యజమాని అవుతారు. ఆ తరువాత వారు తమ ఇష్టాను సారంగా దానిని ఉపయోగించుకుంటారు. ఇటువంటి స్థితిని మనము మనలో కల్పించుకోవలెను. తమ ప్రాణముల గురించి మనము ఇటువంటి భావనను కలిగి వుండవలెను. ఈ భావనను, ఈ పరిస్థితిని తమలో కల్పించుకొనుటకు వారిట్లు తెల్పిరి.

" బైఅత్ చేసిన వ్యక్తి మొదట వినమ్రత, నిరాడంబరతను అలవర్చుకోవలెను. గర్వము, అహంకారమును వీడవలెను." గర్వము, అహంకారమును వీడవలెనను పదములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారివి. కొందరిలో గర్వము, అహంకారము ఎంతవరకు

ఉండుననగా ఒక పదవి దారుడు మరొక పదవిదారునితో గల అసంతృప్తి వలన ఒక చోట నేనున్నను అతడు నమాజుల కొరకు మస్జిద్‌నకు రాలేదు. ఎందుకనగా ఆ పదవిదారునితో అతనికి మంచి సంబంధములు లేకుండెను. గర్వము, అహంకారము ఎంత వరకు పెరిగిపోయినదనగా ఖిలాఫత్ బైఅత్ ప్రకటన చేస్తారు కాని దానిని పాటించరు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పినారు. ఒకవేళ బైఅత్ చేసినచో గర్వము, అహంకారములను వీడవలెను. "అప్పుడే అతడు ప్రగతి చెందుటకు అర్హుడగును. కాని బైఅత్ చేసిన తరువాత కూడ గర్వమును కల్గి ఉన్నచో అతనికి అనుగ్రహం ఏ మాత్రం లభించదు. "

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 173, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

నోటి ప్రకటనలు చేస్తుంటారు. కలుసుకొనునప్పుడు ఎంతో వినమ్రతను ప్రదర్శిస్తుంటారు. కాని పరస్పర వైరుధ్యాల వలన వర్తమాన ఖలీఫా అక్కడే ఉన్నారని, వారి అనుసరణలో నమాజ్ సల్పుటకు వెళ్ళవలెనని, మరే పదవిదారుని కోసం మస్జిద్‌కు వెళ్ళడం లేదని, తాను కూడ స్వయముగా పదవిదారుడనే ఏ విషయాన్ని కూడ పట్టించుకోరు. ఒకవేళ ఇలాంటి పరిస్థితియే కొనసాగినచో వారు అహ్మదీయులైనంత మాత్రమున వారికి ఎలాంటి ప్రయోజనం చేకూరదు. అందుకే తమ ప్రాణాలను విక్రయించడం అనగా తమలో వినయ విధేయతలను కల్పించుకోవాలి. మనసును చంపుకోవలెను, గర్వము, అహంకారమును పూర్తిగా వీడవలెను. మానవుని ప్రమేయం అందులో ఏ మాత్రం ఉండకూడదు. ప్రతీది అల్లాహ్ ఆదేశానుసారంగా ఉండవలెను. ఇలాంటి పరిస్థితి ఏర్పడినచో ఇటి వారి ప్రాణాలను అల్లాహ్‌తాలా ఎన్నడు వృధా కానివ్వడు. అల్లాహ్‌కే సర్వం అంకితం చేసినచో అట్టి ప్రాణిని అల్లాహ్ గౌరవించును. అన్ని విధాలుగా వారిని అతడు రక్షించును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"బైఅత్ చేయు సందర్భమున చేసిన వాగ్దానము ఒక రకముగా ఉండి, ఆచరణ మరొక రకముగా వున్నచో ఎంత వ్యత్యాసముండునో గమనించగలరు. " మీ మాటలలో ఎంత వ్యత్యాసమున్నదో, ఎంత పెద్ద తేడా వున్నదో గమనించండి. "మీరు అల్లాహ్ తఆలాతో భిన్నముగా వ్యవహరించినప్పుడు అల్లాహ్ తఆలా కూడ మీతో భిన్నముగా వ్యవహరించును." (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 70-71 ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్) వారింకా ఇట్లనిరి. " అందుకే మీరు తమ విశ్వాసము, కర్మలను పరిశీలించుకోండి. మీ హృదయము అల్లాహ్ తఆలా ఆస్థానముగా మారే విధంగా, అతని రక్షణ నీడలో చేరుటకు మీరు మార్పు, పరిశుభ్రత కలిగించుకున్నారా! " ( మల్ఫూజాత్ సంపుటి 4, పుట 70 ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మరల వారిట్లనిరి. " మీరు కేవలం ఈ బైఅత్‌పై భరోసను కల్గి ఉండకండి, దాని వాస్తవికతను గ్రహించనంత వరకు మీరు ముక్తిని పొందలేరని నేను జమాఅత్ సభ్యులకు పదే పదే తెల్పినాను."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 232-233, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

వారింకా ఇట్లనిరి. "అనుచరులు తమలో మార్పు కలిగించుకున్న విధంగా మీరు స్వచ్ఛముగా మారాలని నేను పదే పదే ఉపదేశము చేయుచున్నాను. " (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 70, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

అనుచరులు ఎంతటి పవిత్రతను అలవర్చుకున్నారో ఒక్కసారి చూడండి. వారు కేవలం దేవుని కోసం సంవత్సరాలదే గాకుండా తరాల నుండి కొనసాగు శత్రుత్వములను ప్రేమానురాగము, ఆప్యాయత, సోదరభావములో మార్చుకొనిరి. అంతేగాని కొన్ని నిమిషాల పగలు, ప్రతీకారాల కోసం మస్జిద్‌కు రావడను వీడలేదు. తమ ప్రాణాలను విక్రయించునప్పుడు వారు పూర్తిగా అజ్ఞానులు. ఫలితముగా విజ్ఞానులయ్యారు, విజ్ఞానుల నుండి దైవజనులుగా మారినారు. నేటి నుండి మనదంటూ ఏమియు లేదు సర్వము అల్లాహ్‌దే అని నానుడిని మనస్ఫూర్తిగా ఆచరించారు. అన్యారాధనను వీడినప్పుడు రహస్య అన్యారాధన నుండి కూడ దూరముండుటకు ప్రయత్నించిరి. రహస్య అన్యారాధనను వివరించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

"అన్యారాధన అనగా రాళ్ళ రప్పలను మొదలగు వాటిని పూజించడమే కాదు. పరికరాలను కూడ సర్వమని నమ్ముకొనుట అన్యారాధనయే అగును. ఇట్టి ప్రాపంచిక ఆరాధకులపైనే పూర్తిగా ఆధారపడిపోవడం. " (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 18-19, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ప్రాపంచిక ఆరాధ్యులెవరు?. ప్రాపంచిక ప్రయోజనాలే ప్రాపంచిక ఆరాధ్యులు. అందుకోసం మానవుడు ధర్మమును దాని ఆదేశాలను, అల్లాహ్ ఆజ్ఞలను లెక్కచేయక పోవడం. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. చూపించుటకు కర్మలను ఆచరించుట, రహస్య కోరికలలో నిమగ్నమగుట కూడ అన్యారాధనే అగును.

(ముస్తదిరికుల్ హాకీం, సంపుటి 4, పుట 366, కితాబు ర్రిఖాక్, హదీస్ 7940, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2002)

ఒక వ్యక్తి ధర్మాదేశమును విస్మరించి ప్రాపంచిక కోరికలను పూర్తి చేసుకుంటున్నచో అతడు అన్యారాధనకు పాల్పడినట్లగును. అనుచరులలో దైవభీతి ఎంతగా ఉండెననగా, ఒకసారి ఒక అనుచరుడు ఒక చోట కూర్చొని ఏడ్వసాగెను. వారిలో ఒకరు అందుకు గల కారణంను అడిగి తెలుసుకొనెను. నాకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిన ఈ విషయం గుర్తుకు వచ్చినది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను నా సమాజ విషయంలో విగ్రహారాధనను గూర్చి, రహస్య ఆరాధనలను గూర్చి భీతిల్లిచుంటిని.

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 5, పుట 835, ముసన్నిద్ షద్దాద్ బిన్ ఔస్ హదీస్ 17250, ప్రచురణ ఆలిముల్ కుతుబ్ బెహరూత్ 1998).

దైవభీతి మరియు అన్యారాధనల నుండి దూరం ఉండుటకు అనుచరులు ఈ స్థానాన్ని కల్పించుకున్నారు. పైగా ఈ సమాజంలో అనేక మంది రహస్యమయ అన్యారాధనలకు పాల్పడుదురని ఇతరులను గూర్చి కూడ వారికి కొంత ఆందోళన ఉండేది. వారిలో ఏదేని ఒక ఆలోచన వచ్చినచో వారి శరీరం కంపించిపోయేది. ఏడ్చేవారు. ఈ స్థితియే మానవున్ని నిజమైన దాసుడిగా, దేవుని హక్కును నెరవేర్చు వానిగా చేస్తుంది, లేదా నెరవేర్చెదరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

" మనసులో వేలాది విగ్రహములు పెట్టుకొని నోటితో కేవలం లాఇలాహ ఇల్లల్లాహ్ అనుట మాత్రమే దైవ ఏకత్వము కాదు. తన పని, ఉపాయము, కుట్ర, ఆలోచనకు దేవుని వలె గౌరవమిచ్చినచో లేదా దేవున్ని నమ్మే విధంగా ఒక మానవున్ని నమ్ముకున్నచో లేదా దేవునికి ఇవ్వవలసిన గౌరవము తన వ్యక్తిత్వానికి ఇచ్చినచో అనగా ఈ పరిస్థితులన్నిటిలో అల్లాహ్ తఆలా దృష్టిలో అతడు విగ్రహారాధకుడగును. ప్రతి వస్తువుకు లేదా సంభాషణకు దేవునికి ఇచ్చినటు వంటి స్థానమును ఇచ్చినచో అది దేవుని దృష్టిలో విగ్రహమనబడును. మరల గుర్తుంచుకొనుము. అల్లాహ్ మన నుండి ఆశించునట్టి మరియు మోక్షమునకు ఆధారమైన స్వచ్ఛమైన దైవ ఏకారాధన ఏమిటనగా అల్లాహ్ తాలాను తన ఉనికిలో, అన్ని రకాల సాటుల నుండి, అవి విగ్రహాలైనను, మానవులైనను, సూర్యుడైనను, చంద్రుడైనను, మనస్సాక్షిగానైనను, ప్రణాళిక పరంగాను, మోసం చేయుట వంటి వాటి నుండి పవిత్రుడని విశ్వసించవలెను. అతనికి భిన్నముగా మరోవరిని కూడ సర్వశక్తిమండిగా భావించకూడదు. మరెవరిని కూడ ధాన్యప్రధాతగా భావించకూడదు. మరెవరిని కూడ గౌరవం ప్రసాదించువాడిగా, అవమానపర్చువాడిగా భావించుకోరాదు. "

(సిరాజోద్దీన్ ఈసాయి కే చార్ సవాలోంక జవాబ్, రూహానిఖజాయిన్ సంపుటి 12, పుట 349-350)

ఎవరిని కూడ గౌరవం ప్రసాదించువారిగా, మరెవరిని అవమానించువారిగా భావించకూడదనగా ఫలాన ప్రజలతో కలసి ఉండడం వలన నాకు గౌరవం లభించును, ఫలానా వారితో కలసి ఉండడం వలన నాకు అవమానం కలుగునని ఎవరు భావించకూడదు. ఈ వ్యవహారములన్ని కేవలం అల్లాహ్‌పైనే ఆధారపడి యున్నవి. ఇదే ఇస్లాం ప్రాథమిక నిబంధన. మరియు అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాంనకు కూడ పునాది వంటిది.

కొందరు అన్యారాధన స్థాయిలో వర్తమాన ఖలీఫాకు అతి ఉన్నతమైన స్థానమిచ్చుచున్నారని ఒకరు నాతో అన్నారు. ప్రపంచములో అన్యారాధనను అదృశ్యము చేయుటకే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అవతరించియుండిరి. కనుక వారి నిజమైన ఉత్తరాధికాదిత్వము ఎటువంటి అన్యారాధనను ప్రోత్సహించు లేదా పెంచుటకు ఆస్కారమిచ్చుట ఎట్టి పరిస్థితిలో సంభవము కాదు. అన్యారాధనను అంతమొందించి, దైవ ఏకత్వమును స్థాపించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఏ లక్ష్యముతో వచ్చిరో దానిని పూర్తి చేయుటయే ఖిలాఫత్ ప్రాథమిక కర్తవ్యము. కావున ఎవరైన ఒకరు వర్తమాన ఖలీఫాను గౌరవ మర్యాధలతో కలసినచో దానిని చూసి ఇలాంటి ప్రభావానికి లోనైనచో అలాంటి వారు అభిప్రాయంను వ్యక్తపర్చడం కన్న ముందు ఎక్కడైనా అపోహాలలో చిక్కుకపోవుచున్నామా? లేదా? అని ఒక్క సారి ఆలోచించుకోవాలి. ఒకవేళ అది అపోహాలే అయినచో అలా అపోహాలకు గురి అయ్యేవారు ఇలాంటి అపోహాల నుండి దూరముండుటకు ప్రయత్నించాలి. ఒకవేళ ఎవరైన నవూజ్ బిల్లాహ్ నిజముగా వర్తమాన ఖలీఫాను అన్యారాధన స్థాయిలో గౌరవించుచున్నటి ప్రభావం పడునట్లు వ్యవహరిస్తున్నచో అలాంటి వారు తగు జాగ్రతలు తీసుకోవాలి, ఆపై అస్తొఘ్‌ఫార్‌ను పఠించాలి. ఇలాంటి వాటిని నేను ఇష్టపడను. గతంలో ఎన్నడు ఇష్టపడలేదు. నా కన్న ముందు వచ్చిన ఖలీఫాలు ఇష్టపడలేదు, ఇకపై రాబోవు ఖలీఫాలు కూడ వారికంటు ఒక ప్రత్యేకత ఉండాలని ఎన్నడు ఇష్టపడరు. ఖిలాఫత్ గౌరవమును నిలుపుట కూడ వర్తమాన ఖలీఫా కార్యములో ఒక భాగము, అతని బాధ్యతే. అతడు దానిని నిర్వర్తించును. ఎందుకనగా అల్లాహ్ తఆలా వాగ్దానము మేరకు, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము ఖిలాఫత్ ద్వారా దైవ ఏకత్వ సందేశము ప్రపంచము వ్యాపించి, ప్రపంచములో అన్యారాధన అంతము కావలసి యున్నది. శిక్షణ లేమి కారణంగా అపరిపక్వత గల వ్యక్తులలో ఇటువంటి ఆలోచనలు కలుగును. కావున వారు తమ ఆలోచనలను మార్చుకోవలెను.

దైవఏకత్వ స్థాపనకు కృషి, తమను విశ్వసించేవారిని అన్యారాధన నుండి దూరముంచు ముఖ్యమైన పనుల తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అబద్ధము, చెడు అలవాట్ల నుండి దూరముండాలని మనకు సూచించుచు మన బైఅత్ తీసుకొనిరి.

అల్లాహ్ తఆలా فَاجْتَنِبُوا الرِّجْسَ مِنَ الْأَوْثَانِ وَاجْتَنِبُوا قَوْلَ الزُّورِ ఖుర్‌ఆన్‌లో ఇట్లనెను. అనగా కనుక అపవిత్ర మైన విగ్రహములతో దూరముండుము. అబద్ధములాడకుము.( అల్‌హాజ్:31). హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

“పవిత్ర ఖుర్‌ఆన్ అబద్ధమును కూడ ఒక మలినము, అపవిత్రమని నిర్ణయించెను. ” చెడుగా భావించినది. అపవిత్రమైనదిగా భావించబడింది. మరల వారిట్లనిరి. “ చూడండి ఇక్కడ అసత్యమును విగ్రహమునకు బదులుగా ప్రస్థావించెను. వాస్తవానికి అసత్యము కూడ ఒక రకమైన విగ్రహమే. లేనిచో సత్యమును వీడి మరొక వైపు ఎందుకు వెళ్లుతారు. ఏవిధముగానైతే విగ్రహాల వెనుక ఎలాంటి వాస్తవము ఉండదో అదే విధముగా అసత్యము వెనుక కూడ ఒక రకమైన మోసము తప్ప మరేమి ఉండదు. ” (మల్ఫూజాత్ సంపుటి 3, పుట 350, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

అసత్యమనేది కేవలం ఒక కల్పితము. బాహ్యాపదాలను ముక్కలుగా చేసి మృధువుగా ప్రవేశపెట్టడం జరుగుతుంది. లేదా ఏదేని రచన అయినచో దానిని ఎంతో అందముగా ప్రవేశపెట్టబడుతుంది. వాస్తవానికి అందులో ఏమి ఉండదు.

మరల వారిట్లు తెల్పిరి. “ అసత్యము కూడ ఒక విగ్రహమే. దానిని నమ్మే వాడు అల్లాహ్ తఆలాను నమ్మలేడు. కావున అసత్యమాడినచో దేవుని నుండి దూరమైతారు.” ( ఇస్లాం ఉసూల్‌కీ ఫిలాసఫి, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 361)

కావున దైవ ఏకత్వమును ప్రకటించినచో, అల్లాహ్ తఆలా ఆరాధనను ప్రకటించినచో, స్వచ్ఛమైన ముస్లిం అగు ప్రకటన చేసినచో అసత్యమును పూర్తిగా మనము వీడవలెను. అసత్యాన్ని కూడ బహిష్కరించవలెను. కొందరు చిన్న చిన్న విషయములో కూడ అసత్యమాడుతారు. ఇదొక విశ్వాసికి తగదు. చిన్న చిన్న విషయములను తప్పుగా చెప్పడం అబద్ధము కాదని భావించరాదు. ఇవి దైవ ఏకత్వము నుండి దూరం చేయును. చాల మందికి పరస్పర సమస్యలు ఉండును. తగాదాలుంటాయి. ఇలాంటి విషయాలలో మానవుడు అబద్ధములు పలుకుచుంటాడు. తమ హక్కులో కొన్ని తీర్మాణాలు చేయించుకుంటాడు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో సూక్ష్మాంశముతో ఈ విషయాన్ని నుండి హెచ్చరించిరి. ఒకవేళ మానవుడు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపినచో మానవుని వెంట్రుకలు నిక్కపొడుచును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఒక బాలునితో ఇటు రా నేను నీకు ఏమైనా ఇచ్చెదను అని ఒకరు చెప్పి అతను వచ్చిన తర్వాత ఏమియును ఇవ్వకపోయినచో అది అబద్ధమగును. ( సున్ ఇబ్నే దావూద్ కితాబుల్ అదబ్ బాబ్ ఫి తష్‌దీద్ ఫిల్ కజబ్ హదీస్ 4991)

అనగా హాస్యములో కూడ అబద్ధమాడకూడదు. మరల వారిట్లనిరి. అసత్యము పాపము, దుష్టత్వము, నేరమును ప్రోత్సహించును. దుష్టత్వము, నేరము నరకమునకు దారి తీయును. దుష్టత్వము మనగా సత్యము నుండి చాలా దూరముగా వెళ్ళడం. చాలా పాపములు చేయువాడు. పాపత్ముడు. కావున మనలో ప్రతి ఒక్కరు తమను తాము పరిశీలించుకోవలెను. మనము సత్యము మాట్లాడు విషయంలో ఏ స్థాయి ప్రమాణమును కల్గి యున్నామో చూసుకోవాలి. లేదా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినటు వంటి నిజాయితిపై మనము నిలిచి యున్నామా?. హుజూర్ (స) ఇట్లు తెల్పిరి. సత్యము మనలను స్వర్గానికి తీసుకోని వెళ్ళును.

(సునన్ అబీ దావూద్, కితాబుల్ అదబ్ బాబ్ ఫితష్‌దీద్ ఫిల్ కజబ్ హదీస్ 4989).

మరొక దుష్టత్వము నుండి దూరముండాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రత్యేకంగా సూచించారు. అది బైఅత్ నిబంధనలలో కూడ గలదు. అనగా వ్యభిచారము. వారిట్లనిరి. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో وَلَا تَقْرَبُوا الزِّنَىٰ (బనీ ఇస్రాయిల్:33) అనెను. అనగా వ్యభిచారము దరి చేరకుము. అనగా వ్యభిచార ఆలోచనలు కలిగే వేడుకల నుండి దూరముండుము. ఈ పాపమును ప్రోత్సహించు మార్గములను అవలంభించకుము. (ఇజాలే అవ్‌హామ్, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 563)

వ్యభిచారమనగా కేవలం బాహ్యామైన వ్యభిచారం కాదు. అనగా అక్రమముగా శారీరకముగా కలుసుకునే వ్యభిచారమే గాకా, వారిట్లు తెల్పిరి. అల్లాహ్ తాలా తెల్పినట్లుగా వలా తఖ్రబు జనా అనగా వ్యభిచారం వద్దకు వెళ్ళకుము. అనగా వ్యభిచారం చేయాలనే ఆలోచనలు కలుగు నట్టి అన్ని రకాల చేష్టల నుండి పూర్తిగా దూరముండుము. ” శారీరకముగానే కాదు ఆలోచనపరమైనవి మనస్సులో ఉధ్భవిస్తాయి. కావున అలాంటి మార్గాలను అనుసరించకుము. “ కావున ఈ పాపమునకు ఒడిగట్టునట్టి అన్ని రకాల మార్గాలను అనిసరించకూడదు.” (ఇస్లాం ఉసూల్‌కీ ఫిలాసఫి, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 342).

ఎలాంటి సందేహం ఉన్నా, ఎలాంటి అవకాశమున్న మానవుడు వ్యభిచారము వైపునకు త్వరగా ఆకర్శితుడవుతాడు. నేడు టి.వి. యున్నది. ఇంటర్నెట్ యున్నది. బహిరంగంగా వ్యభిచారమును ప్రోత్సహించు చిత్రములు వాటిలో చూపిస్తారు. ఇటువంటి విషయముల నుండి దూరముండుట ఒక అహ్మదీకి తప్పనిసరి. భర్త కూర్చొని సినిమాలు చూచుచున్నాడని లేదా ఇంటర్నెట్‌లో సమయము వృథా చేయుచున్నాడని తద్వారా తప్పుడు ఆలోచనలు కలుగుచున్నాయని గృహములలో కలహాలు ఏర్పడుచున్నవి, అనేక కుటుంబాలు విచ్ఛిన్నమగుచున్నవి లేదా విచ్ఛిన్నమైనవి. చాలా మంది యువకులు దీని వలన నాశనమగుచున్నారు. దుష్ట సహవాసమునకు అలవాటు పడుచున్నారు. ఎందుకనగా నగ్న, అశ్లీల సినిమాలు చూసే అలవాటుకు పడిపోయారు. ఈ నూతన సమాజిక ఒరవడిలో ఉన్నవారు ఈ విధానాన్ని స్వేచ్ఛగా భావిస్తారు. కాని మనము ఈ దుష్టత్వముల నుండి తమను తాము కాపాడుకోవలెను. వీటి ద్వారా నష్టము వాటిల్లుచున్నదని నేడు వీరు భావిస్తున్నారు. ఒకవేళ ఫోనోగ్రాఫి

సీనిమాలను చూసినచో అవి ఏ విధముగా యువతను వ్యభిచారం వైపునకు తీసుకవెళ్ళు చున్నాయో ఇట్టే అర్థమవుతుంది. కుటుంబ కలహాలకు ఇది దారి తీస్తుంది. ఫలితముగా అక్రమ సంబంధాలు నెలకొనుచున్నాయి. పిల్లలపై కూడ ఇలాంటి దౌర్జన్యాలు కొనసాగుచున్నాయి. ఇవన్నియు ఆ దుష్ట సీనిమాల వలనే కొనసాగుచున్నవి. అందుకే హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. మనస్సులో ఇలాంటి ఆలోచనలు రానివ్వకూడదు, ఒకవేళ ఇలాంటి ఆలోచనలు మనస్సులో వచ్చినచో వాటి నుండి దూరముండటకు ప్రయత్నించుము. కావున వీటి వలన తెలియునదేమనగా సీనిమాలను చూడడం వలనే ఇలాంటి దుష్ప్రభావములు అధికముగా పడుచున్నవి. కావున ఈ విషయముల నుండి అహ్మదీయులందరు తప్పక దూరముండవలెను.

ఒక స్వచ్ఛమైన అహ్మదీ అగుటకు అన్ని రకాల హింసల నుండి దూరముండాలని హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రత్యేకంగా సూచించిరి. వారిట్లనిరి. "నా వారని అనిపించుకోవాలంటే ఎలాంటి దుష్టత్వము, హింస, పీడనము, మోసపు ఆలోచన హృదయములో రాకూడదు." (మజ్మూఅ ఇష్తిఆరాత్: సంపుటి 3, పుట 46-47)

అన్నిటికంటే పెద్ద హింస ఏమిటని ఆంహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఒకరడిగిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. "తమ సోదరుని భూమిలోని ఒక అంగుళము భూమిని హరించుకొనుట. " అనగా ఒకరి భూమిని కబ్జా చేయుట. ఆ భూమిలోని ఒక కంకరనైనను, లేకా రెండు వ్రేళ్ళతో పట్టుకొనుగా వచ్చునట్టి మట్టిని కూడ అనుమతి లేకుండా తీసుకున్నచో అది హింసగా పరిగణించబడును. " ఏదేని చిన్న పాటి నేలను ఆక్రమించినను దాని క్రింది గల పొరలన్నింటితో కలిపి ఒక కడియమును సిద్దము చేయబడును. దానిని ప్రళయ కాలంన అతని మెడలో వేయబడును. "(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 2, పుట 59-60, ఉల్లేఖుడు అబ్దుల్లాహ్ బిన్ మసూద్ హదీస్ 3767)

నేలను పరిశీలించినచో ఒక కోన నుండి మరొక కోన వరకు కొన్ని వేల రకాల పొరలుండును. కావున అతనికి ఎంత పెద్ద శిక్ష విధించబడునో ఒక్కసారి ఆలోచించుకోవాలి. మానవుని అంచనాలకు చిక్కని విధమైన శిక్ష విధించబడును. కనుక ఒకరి హక్కులను హరించుట అతి పెద్ద హింస, పాపమగును. ఇస్లాం విశిష్టతలను, మానవుల హక్కుల చెల్లింపు గొప్ప స్థాయి ప్రమాణము ఇస్లాం బోధనలో గలదు, హక్కులు తీసుకనే బదులు హక్కులు చెల్లించాలని ఇస్లాం సూచించునని మనము ఇతరులకు తెలుపుతాము. మనము అత్యుత్సాహముతో ప్రజలకు ఈ విషయములు చెప్పుతాము. కాని మన ఆచరణ దీనికి భిన్నమైనచో మనము పాపిష్టులము, అసత్యులగుదుము. కనుక దీనిని కూడ ప్రతి అహ్మదీ క్షుణ్ణంగా పరిశీలించుకోవలెను. మన ఆచరణలు మన బోధనలకు అనుగుణముగా ఉండవలెను. అప్పుడే మనం చేయునట్టి ప్రచారం కూడ సఫలీకృతమవుతుంది. ఇతరులపై మన నుండి మంచి ప్రభావం పడుతుంది. ఇతరులపై ఏ విధముగాను దౌర్జన్యం చేయకూడదు, అలాంటి ఆలోచనలను మనస్సులో కూడ కల్గించుకోకూడదనే ఈ ప్రామాణికమును హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మన కొరకు నిర్ధారించిరి.

ఒక విశ్వాసికి మొదటి ముఖ్యమైన నిబంధన ప్రార్థన. అంతే గాక మానవ జన్మ ఉద్దేశమే ప్రార్థన అని అల్లాహ్ తఆలా నిర్ణయించెను. హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. " తమను తాము నా జమాఅత్‌లో పరిగణించుకొను ప్రజలారా! యదార్థముగా ధర్మబద్ధతను అవలంభించినప్పుడే మీరు ఆకాశమున నా జమాఅత్ సభ్యులని పరిగణించబడుదురు. కనుక మీరు అల్లాహ్ తఆలాను చూచుచున్నట్లుగా భయము, వినయముతో తమ ఐదు పూటల నమాజులను సలుపుము."

(కిష్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 15)

మరల వారిట్లు తెల్పిరి. ప్రతి ముస్లింపై నమాజ్ విధిగావించబడెను. హదీస్ షరీఫ్‌లో ఈ విధముగా గలదు. ఆంహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక జాతి వచ్చి ఇస్లాం స్వీకరించి ఇట్లు అభ్యర్థించెను. ఓ దైవ ప్రవక్తా! మేము వ్యాపారస్థులము, మేము ఐదు పర్యాయములు నమాజు సలుపవలెనన్న మాకు కష్టము కలుగును. జంతువులు మా గృహాలలో ఉండును. పెద్ద పెద్ద జంతువులను మేము పోషించుకుంటున్నాము. బయటికి వెళ్ళి పని చేయవలసి ఉంటుంది. శ్రమించవలసి ఉంటుంది. మా దుస్తులు శుభ్రంగా వుండవు, మాకు సమయము కూడ లభించదు కనుక మాకు నమాజ్ క్షమించండి. వారిట్లనిరి. నమాజ్ లేనిచో మరేమి యున్నది. నమాజ్ లేని ధర్మము ధర్మమే కాదు. ఇట్లనిరి. నమాజ్ ఏమిటి?. అతి వినయంగా తమ లోపములను అల్లాహ్ తఆలా ఎదుట ప్రస్థావించి, అతనితోనే సహాయము కోరుట. మరల ఇట్లనిరి. దేవునిపై గల అభిమానం, భయము, అతని గూర్చి మనస్సులో జ్ఞాపకం ఏర్పర్చుకోవడమే నమాజ్. అదే ధర్మము. అలాంటిది ఒకరు నమాజ్ నుండే దూరముండవలెనని చూసినచో అతడు జంతువులను మించి ఏమి చేశాడు. అతనిది కూడ జంతువుల స్థితియే అనబడును. వాటి వలే తినడం త్రాగడం, నిద్రపోవడం వంటివైనచో అది ధర్మమనబడదు. ఇది దుష్ట లక్షణమనబడును. (మల్ఫూజాత్ సంపుటి 5,పుట 253-254 ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

కావున మానవుడు, పశువునిలో తేడా చూపించేది ప్రార్థన, నమాజ్ అని హ(జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం చాలా స్పష్టంగా తెలిపినారు. ఒకవేళ నమాజ్ సలుపవలెనను ఆలోచన మనలో లేనిచో మనం ఏ పరిదిలోకి వస్తామో స్వయముగా ఆలోచించుకోవచ్చును. నేను పదే పదే ఈ విషయంవైపు శ్రద్ధ చూపించాను. చూపిస్తున్నాను. నమాజ్ కేంద్రము లేదా మస్జిద్ దూరమున్నచో సమీపములో వున్న కొన్ని కుటుంబములు కలిసి నమాజ్ సలుపుటకు ఒక స్థలమును నిర్ణయించుకోవలెనని నేను చాలా సార్లు చెప్పినాను. తద్వారా సామూహిక నమాజ్ పుణ్యము లభించడంతో పాటు నమాజుల వైపు కూడ శ్రద్ధ కలుగును. భావి తరాల వారికి కూడ ఆసక్తి కలుగును. వారి సంస్కరణ కూడ జరుగును. వారిలో కూడ నమాజ్ చదువాలనే ఆకాంక్ష పెరుగుతుంది. మనము మస్జిద్‌లను నిర్మించాలని ఆలోచిస్తున్నాము. మస్జిద్‌లు నిర్మిస్తున్నాము. రేపు వర్జీనియాలో కూడ మస్జిద్ ప్రారంభోత్సవం జరుగును. ఇన్షా అల్లాహ్. ఒకవేళ మనకు నమాజ్‌ల వైపు శ్రద్ధ లేనిచో అట్టి మస్జిద్‌ల నిర్మాణం చేయుటలో మన ఉద్దేశం ఏమిటి?. ఒకవేళ పదవి దారులు, అన్ని ఉపశాఖలకు చెందిన పదవి దారులు, జమాఅత్ స్థాయికి చెందిన పదవిదారులు మొదలగు వారందరు నమాజ్ సలుపుట వైపు శ్రద్ధ చూపినచో నమాజ్ సల్పువారి సంఖ్య ఎన్నో రేట్లు అధికమగును. ఫలితముగ మన భావితరాల వారు కూడ శిక్షణ పొందెదరు.

నమాజ్ ప్రాముఖ్యత గురించి ఆంహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఆదేశము గలదు. అది మన హృదయాలను కంపించివేయును. వారిట్లనిరి. ప్రళయ దినమున అన్నిటికంటే ముందు నమాజ్ గురించి ప్రశ్నించబడును. ఇది సరిగ్గా వున్నచో అతడు సఫలమగును, మోక్షము పొందును. ఇది సరిగ్గా లేనిచో అతడు అసఫలుడగును, నష్టమునకు గురగును. (సునన్ నిసాయి, కితాబు స్వలాత్, బాబుల్ ముహాసిబత్ అల స్వలాతి హదీస్ 466)

కావున నమాజ్ హక్కును చెల్లించుటకు చూపవలసిన శ్రద్ధను చూపడం సామాన్యమైన విషయం అనబడదు. ఈ హక్కు చెల్లించుటకు అల్లాహ్ తఆలా ప్రతి అహ్మదీని అనుగ్రహించుగాక! వాటి హక్కు కేవలం విధిగావించబడిన ఫర్జ్ నమాజ్‌ల ద్వారానే పూర్తికాదు, అందుకై తహజ్జుద్ మరియు నవాఫిల్ సలుపుటకు ప్రయత్నించవలెను.

( మల్ఫూజాత్ సంపుటి 3, పుట 245, ఎడిషన్ 1985)

విధి గావించిన ప్రార్థనలలో తగ్గుదల ఏర్పడినప్పుడు నఫిల్ నమాజుల ద్వారా అల్లాహ్ తఆలా దానిని పూరించునని ఆంహ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి. కనుక తహజ్జుద్ నఫిల్ చదువుటకు కూడ శ్రద్ధ చూపవలెను. (సునన్ నిసాయి, కితాబు స్వలాత్ బాబ్ ముహాసిబతు అల స్వలాత్ హదీస్ 466) ఒకవేళ నవాఫిల్ సల్పు అలవాటు ఉన్నచో , క్రమం తప్పకుండా నవాఫిల్‌ను తహాజ్జుద్‌ను సలుపవలెను. అటువైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలెను.

తమ పాపముల పట్ల అల్లాహ్ తఆలాతో క్షమాపణ యాచించు అను ముఖ్యమైన విషయము వైపు ప్రతి అహ్మదీకి శ్రద్ధ యుండవలెను. దీనిని కొనసాగిస్తుండవలెను. మానవుడు బలహీనుడు. అనేక సందర్భాలలో తప్పుల ను ండి రక్షించుకొనుటకు ప్రయత్నిస్తూనే తప్పులు చేస్తుంటాడు.

అల్లాహ్ తాలా కేవలం మానవుని తప్పులను పట్టుకొని శిక్షించుటకే కూర్చోలేదు. వాటిపై దృష్టిని కేంద్రీకరించకుండా అట్టి పాపముల నుండి రాబోవు రోజులలో రక్షింపజేయుటకు, చేసిన తప్పులను మన్నింపజేసుకొనుటకు అతడు ఒక మార్గమును చూపెను. అదియే ప్రాశ్చాత్తాపం. అస్తాఘ్ఫార్. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ప్రజలు క్షమాపణ యాచించుచుండగా వారిని అల్లాహ్ తఆలా శిక్షించడు. (అల్ అన్ఫాల్: 34)

కొందరు క్షమాపణలు వేడుకున్నను అనేకుల శిక్ష క్షమించబడుతుంది. వారి వలన ఇతరులు కూడ క్షమించబడుతారు. ఈ విషయమును గూర్చి హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. కొందరికి పాపముల గూర్చి తెలియును. మరి కొందరికి పాపముల గూర్చి తెలియదు. అందుకోసమే అల్లాహ్ తాలా అస్తాఘ్ఫార్‌ను కొనసాగిస్తున్నాడు. తెలిసిన తెలియకున్న అస్తాఘ్ఫార్ తప్పకండా చేయాలి.. ఎప్పుడు ఎలాంటి తప్పు జరుగుతుందో ఎవరికి తెలుసు. పొరపాటున కూడ పాపం చేయబడుతుంది. మరల ఇట్లనిరి. అందుకే అస్తాఘ్ఫార్‌ను అందుబాటులో ఉంచడం జరిగింది. ఏ విధమైన పాపమైనను, అనగా అది మనస్సు పరంగానైనను, శారీరక పరంగానైనను, అతనికి తెలిసినను, తెలియకున్నను. చేతులు, కాళ్ళు, ముక్కు, నోరు, చెవులు, కన్నులు మొ॥ వాటి పాపముల నుండి క్షమాపణలు యాచించవలెను. అనగా మానవుని అవయవాలన్నింటి నుండి. కొన్ని అవయవాలు పాపపు పనులకు కారణమగును. అందుకోసమే అవయవాలన్నింటిని అట్టి పాపముల నుండి కాపాడుకోనుటకు అస్తాఘ్ఫార్ పఠించవలెను. అవి పాపపు పనులు చేయుటకు కారణమగును. అందుకే అల్లాహ్ తాలా రక్షణలో ఉండుటకు ప్రయత్నించవలెను. అందుకోసమే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ దుఆను నేర్పించినారు. నేటి కాలములో అనగా ఇప్పుడున్న రోజులలో رَبَّنَا ظَلَمْنَآ اَنْفُسَنَا وَاِنْ لَّمْ تَغْفِرْ لَنَا وَتَرْحَمْنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ ఈ పవిత్ర ఖుర్‌ఆన్ దుఆను పదే పదే పఠించవలెను. (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 275) అనగా ‘ఓ మా ప్రభువు! మేమే మా ప్రాణలకు అన్యాయము చేసితిమి. నీవు మమ్ములను క్షమించనిచో, మమ్ము అనుగ్రహించనిచో నిశ్చయముగా మేము నష్టపడిన వారిలో అయిపోవుదుము”

’ رَبَّنَا ظَلَمْنَآ اَنْفُسَنَا وَاِنْ لَّمْ تَغْفِرْ لَنَا وَتَرْحَمْنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ (అల్‌ఆరాఫ్:24).

మరల వారిట్లనిరి. “ అల్లాహ్‌తో శక్తిని యాచించినప్పుడు, అనగా అస్తాఘ్ఫార్ చదివినచో, పరిశుద్ధ ఆ ఆత్మ అందించు సహాయం వలన వారి బలహీనత దూరమగును.” (కిస్తీయే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 34).

ప్రజా హక్కులు చెల్లించుట, ప్రాణులలో ఎవరిని దుఃఖమునకు గురి చేయకూడదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమను విశ్వసించేవారికి నిబంధన విధించిరి. (ఇజాలే అవ్‌హాం, సంపుటి 3, పుట 564)

ఎల్లప్పుడు మనం మన హృదయాలను పరిశీలించుకొనుట వైపు వారు (అ) శ్రద్ధ చూపించిరి. మీలో దైవభీతి, అతని ఆక్రోశం, వాటి ఫలితముగా అతని ప్రాణకోటిపై సానుభూతి, శ్రేయస్సును గూర్చి ఆలోచన ఉన్నదా?. ఒక హదీస్‌లో ఇలా గలదు. పరస్పరం ఈర్ష్యించుకోకూడదు. పరస్పరం తగువులాడు కోకూడదు. పరస్పరం అసూయను పెంచుకోకూడదు. ఇరులతో శత్రుత్వంను పెంచుకోకూడదు. మీలో ఒకరు మరొకరిపై కొనుగోలు చేయరాదు. పరస్పరం సోదరులుగా వ్యవహరించుడు. ముసల్మానుడు తన సోదరునిపై దౌర్జన్యం చేయడు. అతనిని అవమానించడు. అతనిని చిన్న చూపు చూడడు. తన ముసల్మాను సోదరుడిని అవహేళన చేయుటయే అతని చెడుకు నిదర్శనం. ప్రతి ముసల్మానుడిపై ఇతర ముసల్మానుల రక్తం, ధనం, గౌరవం. మొ॥నవి నిషేదం. ( సహీ ముస్లిం, కితాబుల్ బిర్రు వస్సలాతు, హదీస్ 6541)

ఇవన్నియు నేడు అమ్మదీయులు ఆచరించి చూపవలసినవి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చాలా వరకు ఆచరించి చూపుతున్నారు. నేడు ముస్లిములందరు ఈ వాస్తవమును అర్థము చేసుకొని దీనిని పాటించినచో, ముస్లిం ప్రభుత్వములు కూడ దీనిని ఆచరించినచో నేడు జరుగుచున్న రక్తపాతము అనగా ముస్లిం మరొక ముస్లింను హింసకు గురిచేసి ప్రాణాలు, ధనమును నాశనము చేయుచున్నాడు, వేలాది, లక్షలాది పిల్లలు అనాథలగుచున్నారు, లక్షలాది మహిళలు వితంతువులుగా మారుచున్నారు, వృద్ధులు మరణించుచన్నారు. ఇదంతా ఆగిపోవును.

మరల గర్వము. ఇది కూడ పెద్ద పాపము. దీని నుండి దూరముండాలని అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో మనకు సూచించెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఇటువైపు చాలా గట్టిగా ఉపదేశించారు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఎవరి హృదయములో రవ్వంత గర్వమున్నను అతడు స్వర్గములో ప్రవేశించడు. (సహీ ముస్లిం, కితాబుల్ ఈమాన్ బాబ్ తహరీముల్ కుబ్రా వ బయాన హదీస్ 267).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. “ నా దృష్టిలో పరిశుద్ధులుగా మారుటకు ఒక చక్కటి మార్గము గలదు. అంతకు మించిన మరో మార్గము లేనే లేదు. ఆ మార్గమేమనగా, మానవుడు విజ్ఞానపరంగా, వంశపరముగా, ధన పరంగా ఏవిధముగా కూడ గర్వమును, పొగరును చూపకూడదు.” (మల్ఫూజాత్ సంపుటి 7,పుట 276, ఎడిషన్ 1985 ప్రచురణ ఇంగ్లాండ్)

మరల వారిట్లనిరి: “ నేను మీకు చేయు ఉపదేశమేమనగా, గర్వమును ప్రదర్శించకుము. ఎందుకనగా గర్వము మన సర్వ శక్తి వంతుడైన దేవుని దృష్టిలో చాలా హీనమైనది.”(నుజూలే మసీహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 402)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్జతుల్ విదా సమయంలో ఇట్లు ఉపదేశించిరి. మానవులైన మీరందరు ఏ జాతికి చెందినవారైనను, ఏ స్థాయిని కలిగి ఉన్నవారైనను మానవులైనందున మీరందరు సమానులే. ఒకే స్థాయిని కలిగి యున్నారు. నల్లవారికి తెల్లవారిపై, తెల్లవారికి నల్ల వారిపై , అరబ్‌లకు అరబేతరులపై అరబేతరులకు అరబ్‌లపై ఎలాంటి ప్రాధాన్యతలేదు. (అల్ జామిఅ షఅబుల్ ఈమాన్ సంపుటి 7, పుట 132, హదీస్ 4774, ప్రచురణ అర్రషుదు నాష్రోన్ 2003)

వినయంను ప్రదర్శించవలెనని మనకు బోధించడం జరిగింది. సమానత్వంను పాటించవలెనని బోధించడం జరిగింది. గర్వమును ప్రదర్శించకూడదని, పొగరును వీడవలెనని మనకు బోధించడం జరిగింది. దీనిపై ప్రతి ఒక్కరు ఆచరించవలెను. ముస్లిమేతర దేశాలలో నల్లజాతికి తెల్లజాతి అని భేదభావములు చూపుదురు. నేడు కొందరు తెల్లజాతి వారు, తెల్లజాతి వారికి ఉన్నటువంటి తెలివి తేటలు, శక్తులు నల్లజాతి వారికి లేవని ప్రకటనలు చేస్తున్నారు. ఇది కూడ వారి గర్వమునకు నిదర్శనము. ప్రతి అహ్మదీ దీని నుండి దూరముండవలెను.





జమాఅత్‌లో కొన్ని రకాల వంశపరమైన భావాలున్నవని రెండు విభిన్న సందర్భములలో నాతో జరిగిన సమావేశములలో వనితలు తెలిపినారు. నవయువకుల లో ఇటువంటి భావాలు కలిగినచో ఇది మంచిదికాదు. లజ్నా, ఖుద్ధామ్, అన్సార్ మరియు జమాఅత్ శిక్షణ శాఖలకు చెందిన వారు ఇలాంటి ప్రశ్నలు ఎందుకు తలెత్తుచున్నాయని పర్యవేక్షించవలెను. ఒకవేళ వారు చెప్పినట్లుగా అది నిజమే అయినచో ప్రేమతో, ఓర్పుతో, వారిలో నుండి ఇలాంటి ఆలోచనలను దూరం చేయుటకు ప్రయత్నించాలి. ఆపై క్రమశిక్షణలు నేర్పించవలెను. ఏ ఉపశాఖలకు చెందిన వారైనను లేదా పదవిదారులైనను ఇలాంటి విషయంలో తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోకూడదు. ఎవరు అన్నారు, ఎవరు అనలేదని అన్వేషణ ప్రారంభించకండి. ఇది వాస్తవమా కాదా తెలుసుకోండి. అది వాస్తవమా కాదా అని తెలుసుకున్న తరువాత ఇలాంటి విషయాలు ఎందుకు తలెత్తుతున్నాయి. వీటి వెనక వ్యక్తిగత కోపతాపాలు ఏమైన ఉన్నాయా?. అందువలనే ఇలాంటి పుట్టుకొస్తున్నాయా? అని చూడాలి. మొత్తానికి కారణం ఏదేమైనను ప్రేమతో, అప్యాయతతో ఆ చెడును దూరం చేయుటకు ప్రయత్నించవలెను. దానిని మనం మన మనస్సులో నుండి తీసివేయాలి. నాతో ఈవిషయమును ప్రస్తావించిన బాలికకు జమాఅత్‌లో ఎందుకు జాతుల పట్ల ప్రధాన్యత ఇస్తున్నారనే ఆలోచన కలిగిందో ఇందుకు చెందిన పూర్తి వివరణ వ్రాసి పంపమని సూచించాను. మొత్తానికి ఇలాంటి ఆలోచనలు కూడ గర్వము వంటివే. ఇలాంటి గర్వాలన్నింటి నుండి మనం దూరముండవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం శ్రద్ధ చూపించిన విషయము మరియు అల్లాహ్ తాలా ఆదేశించిన ఆజ్ఞా, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిన విషయం ధన త్యాగము. అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రపంచవ్యాప్తంగా వున్న జమాఅతులు ధన త్యాగములలో ముందడుగు వేయుచున్నవి. తాత్కాలిక మరియు అకస్మత్తుగా ప్రకటించిన ధన త్యాగాలలో అల్లాహ్ తాలా అనుగ్రహము వలన అమెరికాకు చెందిన జమాఅత్‌లు కూడ పూర్తి స్థాయిలో భాగస్వాములగుటకు ప్రయత్నిస్తున్నాయి. కాని క్రమ పద్ధతిలో వున్న ఆర్థిక వ్యవస్థను చూచినచో అందులో సంఖ్య మన ముందుకు వస్తున్నది, వచ్చినదానిని చూసినచో చాలా తగ్గుదల కనిపించుచున్నది. ఇటువైపు దృష్టి సారించాల్సిన అవసరమున్నది. ఒక పేద వ్యక్తి తన ఇబ్బందులను తెలుపుకొని చందాను తగ్గించమని, లేదా నిర్ణీత శాతం ప్రకారం చందా చెల్లించలేనని అభ్యర్థించవచ్చును. అందుకు అనుమతిని కోరవచ్చును. కాని సంవృద్ధిగా సంపాదించే వారు నిర్ణీత ప్రకారం చెందా చెల్లిస్తున్నామా లేదా అని ఒక్కసారి పరిశీలించుకోవాలి. పన్నులు చెల్లించెందుకు లెక్కలు తప్పుగా చూపినట్లు జమాఅత్‌లో చూపినచో అది సమంజసం కాదు. తమ సంపాధనను ఒకసారి చూసుకోండి. ఎందుకనగా ఇది చందా వ్యవహారము. దేవునితో ఉండునట్టి వ్యవహారము. సెక్రటరి మాల్‌కు గాని జమాఅత్ వ్యవస్థకు గాని మీ ఆధాయము ఎంతఅనే విషయం తెలియదు. మీరు ఎంత చెల్లిస్తున్నారనే విషయం కూడ తెలియదు. కాని దేవునికి తెలియును. అతడు మనస్సులోని ఆలోచనలను కూడ తెలుసుకొనును. ఒకవేళ నిర్ణీత శాతం ప్రకారము చందా చెల్లించినచో మస్జిదుల నిర్మాణము, ఇతర కార్యక్రమాల కొరకు విడిగా చందా కోసం పిలుపు ఇవ్వవలసిన అవసరం చాలా అరుదుగా ఏర్పడునని నేను భావించుచున్నాను. ఈ కోణంలో అందరు ఆత్మ పరిశీలన చేసుకోవలెను. తక్కువ వ్రాయించిన వారు తమ చందా ఆమ్ (ఆదాయములోని 16వ భాగము అనగా ప్రతి వందకు రూ 6.25 పైసలు) బడ్జెట్‌ను పరిశీలించుకొని మరల వ్రాయించండి.

అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత ఏ విధముగా వారు తమలో ఒక మార్పును ఏర్పర్చుకున్నారనే విషయముపై నేను అనేక దేశాలలోని నూతన అహ్మదీయుల సంఘటణలను ప్రస్తావిస్తుంటాను. ఆధ్యాత్మికముగా , ఆచరణాత్మకముగా కూడ పరివర్తనం చెందుతున్నారు. ప్రార్ధనలవైపు ప్రత్యేక శ్రద్దను చూపుతున్నారు. ధన త్యాగాలకు గల ప్రాముఖ్యతను కూడ అర్థం చేసుకుంటున్నారు. వారు పేదవారైనను అల్లాహ్ తాలా వారికి ఆర్థిక పరముగా శుభములను చేకూర్చుతున్నాడు. ఫలితముగా వారు తమ విశ్వాసంలో స్వచ్ఛతలో అభివృద్ధి చెందుతున్నారు. తాగ్యము అనే పదమే ఈ అర్ధమును వివరిస్తున్నది. అనగా తనను తాను ఇబ్బందులకు గురి చేసుకొని ఏదేని కార్యమును నెరవేర్చడం. ఇక్కడ ఇబ్బందులకు గురి చేసుకొని అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చు చేస్తున్నారు. కావున కొందరు తమ సౌలభ్యమును చూసుకొని కొంత ధనమును అప్పగించి మేము ధన త్యాగము చేసామని చెప్పుకుంటారు. అలాంటి వారిది త్యాగము కాదు. ఇలాంటి వారు అల్లాహ్ తాలాపై ఏ విధముగా ఉపకారం చేయడం లేదు. ఒకవేళ వారు ఇవ్వకున్నను అల్లాహ్ తాలా తన ధార్మిక అవసరాలు తీర్చుటకు తగిన ఏర్పాట్లు చేయును. చేస్తుంటాడు, చేస్తున్నాడు కూడ. ఇకపై కూడ చేయును. ఇన్షా అల్లాహ్. కావున సంవృద్ధి ఉన్నా కూడ తమ ఆధాయం ప్రకారం చందా చెల్లించని వారికి ఇటువైపు శ్రద్ధ చూపించమని నేను సూచిస్తున్నాను. ఫలితముగా వారు అల్లాహ్ తాలా అనుగ్రహాలకు వారసులగుదురు.

నేడు నేను సూచించాల్సిన చివరి విషయము విధేయత. పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక చోట్ల అల్లాహ్ మరియు అతని ప్రవక్తల పట్ల విధేయత చూపమని ఆజ్ఞాపించడం జరిగింది. ఆ తరువాత పాలనాధికారుల పట్ల విధేయత చూపమని ఆదేశించడమైనది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ తమ బైఅత్ నిబంధనలలో విధేయతను ఒక నిబంధనగా పేర్కొనడం జరిగింది. సముచితమైన నిర్ణయమును పట్ల మరణించు వరకు విధేయతను పాటింతుమని బైఅత్ నిబంధనలలో పేర్కొనడం జరిగింది.

(ఇజాలే అవ్‌హాం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 564).

మన వివిధ ఉపశాఖలకు ఒక్కొక్క ప్రతిజ్ఞ గలదు. ఆ ప్రతిజ్ఞ పదాలు ఈ విధముగా గలవు. వర్తమాన ఖలీఫ ఏదేని సముచిత నిర్ణయము తీసుకున్నచో దానిని పాటించడం తప్పని సరియని భావించెదను. కాని కొందరు వక్ర బుద్ది గలవారు, లేదా దాంబిక తత్వం గలవారు ఇలా అంటు ఉంటారు. సముచిత నిర్ణయము అనే పదము గలదు. మరి కొందరు కొన్ని సందర్భాలలో వర్తమాన ఖలీఫా నిర్ణయములు సముచితంగా వుండవని లేదా వారి దృష్టిలో అవి సముచితం కావని సత్యస్వభావము లేని వారు లేదా దాంబికులు కొందరందురు. ఇలాంటి పర్యాయపదాలను వల్లిస్తుంటారు. ప్రపంచంలోని అనేక చోట్లలో ఇలాంటి ఆలోచనలు గలవారు గలరు. బహుశా ఒక్కరిద్దరు ఉండవచ్చును. లేదా లక్ష మంది ఒకరు చోప్పున ఉండవచ్చును. కాని ఇలాంటి ఆలోచనలను రూపుమాపాలి. ఎందుకనగా నవయువకులతో కూడిన భావితరాల వారికి ఇది విషంలాగా పని చేస్తుంది. ఒకవేళ ఇలాగే ప్రతి ఒక్కరు సముచిత నిర్ణయానికి అర్థం చెప్పుకుంటు వెళ్ళినచో జమాఅత్‌లో ఐఖ్యత ఉండదు. ఆ తరువాత ఏది సముచితం ? ఏది అసముచితం ? అనే చర్చ కొనసాగును. దీనిని వివరించుచు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి) ఇట్లనిరి.

“ సముచిత విధేయతను అర్థం చేసుకోవడంలో మరొక పొరపాటు

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | “మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు.” (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)

| **ఇమామ్ వాఖ్యములు** | **“ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు” (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: మహ్మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)

గలదు. ఏ ఆదేశమునైతే మేము సముచితంగా భావించమో దానిని మేము ఆచరించము " ని కొందరు భావించెదరు. వారు (రజి) మరల ఇట్లనిరి. "ఈ పదము నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు కూడ వినియోగించబడెను. పవిత్ర ఖుర్ఆన్‌లో وَلَا يَعْصِيْنَكَ فِيْ مَعْرُوْفٍ (అల్‌ముమ్తహినహ్:13) అనగా మంచి విషయములలో నీపట్ల అవిధేయత చూపము. అని వచ్చినది. ఇంకా వారిట్లనిరి. ఇటువంటి వ్యక్తులు హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మంచి విషయములు ఏమి మాట్లాడినారు, చెడు విషయములేమి మాట్లాడినారో అని వారి లోపముల పట్టిక కూడ తయారు చేసుకున్నారా! నవూజుబిల్లాహ్ మిన్ జాలిక్." (హఖాయఖుల్ ఫుర్ఖాన్ సంపుటి4, పుట 75-76) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సముచిత నిర్ణయమును వివరిస్తూ ఇట్లు తెల్పిరి. "వివేకమునకు భిన్నము కాని విషయాలను ప్రవక్తలు ఆజ్ఞాపించెదరు. " ( బరాహీనే అహ్మదియ్యత్, భాగం 5, రూహానీ ఖజాయిన్ సంపుటి 21, పుట 420).

అనగా వివేకములకు భిన్నముగాని సముచిత విషయాలు పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాలకు అనుగునముగా నుండును. హదీస్‌లలో ఒక సంఘటన ప్రస్తావించబడింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక చోటుకు ఒక బృందంను పంపినారు. అక్కడికి చేరుకొని వారు ఒక అగ్ని గుండాన్ని ఏర్పాటు చేసిరి. ఆ తరువాత ఆ బృంద నాయకుడు హాస్యం కోసం ఒకవేళ నేను ఈ మంటలో దూకమని ఆజ్ఞాపించినచో మీరు దూకెదరా? అని ప్రశ్నించెను. అందుకు కొందరు ఇది తప్పుడు పద్ధతి. పైగా ఇది ఆత్మహత్యతో సమానమని సమాధానమిచ్చిరి. మరి కొందరు నాయకుడి పట్ల విధేయత చూపడం తప్పని సరని అనిరి. ఆ తరువాత అతడు నేను హాస్యం కోసం మిమ్ము పరిక్షించానని చెప్పెను. ఆ వ్యవహారం అక్కడితోనే ఆగిపోయింది. వారు మదీనాకు తిరిగి వచ్చిన తరువాత ఈ విషయాన్ని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహివసల్లంకు విన్నవించగా వారు (స) ఇట్లనిరి. అల్లాహ్ తాలాకు అవిధేయత చూపు విధముగా ఏ నాయకుడైనా ఆదేశించినచో అందుకు మీరు విధేయత చూపకుము. (సునన్ అబీ దావూద్, కితాబుల్ జిహాద్, బాబ్ ఫిత్తఅత్ హదీస్ 2625).

సముచిత నిర్ణయానికి ఇది వివరణ. అల్లాహ్ తాలా ఆదేశానికి వ్యతిరేకముగా ఆదేశించినచో అది సముచిత నిర్ణయం కాదు. కాని అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశాలకు, ఆజ్ఞలకు అనుగుణముగా ఉన్నచో అవి సముచిత నిర్ణయాలు. కావున వీటి ద్వారా తెలిసినదేమనగా సముచితమును లేదా సముచిత నిర్ణయాలను పాటించదలచినచో అది అల్లాహ్ తాలా ఆదేశాలను పాటించుట అనివార్యము. ఆ తరువాత అతని ప్రవక్తల ఆదేశాలు. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం నిజమైన ఖిలాఫత్ ఏర్పడినపుడు , ఇది శాశ్వతముగా కొనసాగునప్పుడు ఇన్షా అల్లాహ్, ఈ ఖలీఫాలు అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశాలకు వ్యతిరేకమైన ఆదేశాలు ఎన్నడు జారి చేయరు. ఖుర్ఆన్ మరియు సున్నత్‌లను అనుసరించే వీరు నడుచుకొందురు.

నేను ముందుగా తెల్పినట్లుగా సముచితం పట్ల విధేయత చూపడం లేదా సముచిత నిర్ణయాల పట్ల విధేయత చూపడం వంటి పదాలను అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు పవిత్ర ఖుర్ఆన్‌లో కూడ ఉపయోగించాడు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ తమ బైఅత్ నిబంధనలలో ఈ విషయాన్ని పేర్కొనడం జరిగింది. ఖిలాఫతే అహ్మదియ్యా యొక్క ప్రతిజ్ఞలో మరియు అన్ని ఉపశాకల ప్రతిజ్ఞలలో ఈ పదం గలదు. దీని అర్థమేమనగా అల్లాహ్ తాలా ఆదేశాలను కొనసాగించడం, జమాఅత్ సభ్యులకు వాటిని సూచించడం, జమాఅత్‌నకు చెందిన వర్తమాన ఖలీఫా ఆదేశములను పాటించుట తనను తాను జమాఅత్‌లో భాగమని భావించే ప్రతి వ్యక్తికి తప్పనిసరి. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇట్లు తెల్పిరి. ఇలా ఎన్నడు జరుగదు. ఒకవేళ ఏదైన కారణంతో పొరపాటున అలా జరిగినచో అల్లాహ్ తాలా ఖిలాఫత్‌ను కాపాడుతానని వాగ్దానం చేసినాడు కావున అటి ఆదేశానికి ఎలాంటి చెడు ఫలితాలు వెలవడకుండా చూస్తాడు. పైగా మంచి ఫలితాలు వెలువడినట్టి పరిస్థితులను కల్పిస్తాడు. (తఫ్సీర్ కబీర్ సంపుటి 6, పుట 376-377)

అందుకే సముచిత నిర్ణయం అనే పదానికి వివరణ ఇవ్వడం ఇది వ్యక్తుల పని కాదు. ఖుర్ఆన్‌కు అనుగుణముగా ఉన్నది, సున్నత్‌కు అనుగుణముగా ఉన్నది, హదీస్‌లకు అనుగుణముగా ఉన్నది, ఈ కాలపు న్యాయ నిర్ణేత ఉపదేశాలకు అనుగుణముగా ఉన్నది మాత్రమే సముచిత నిర్ణయం. దీని ద్వారానే జమాఅత్‌లో ఐఖ్యత ఏర్పడును. ఐఖ్యతను ఏర్పర్చడం కోసం మరియు సత్యవంతులు, విధేయులతో కూడిన ఒక జమాఅత్‌ను ఏర్పాటు చేయాలనే ఈ లక్ష్యము కొరకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించారు. అంతేగాని తమతో ఉంటూ విధేయతను చూపని వారిని తమ వర్గములో కలుపుకొని సంఖ్యను పెంచాలనే ఉద్దేశం నాకు ఏ మాత్రం లేదనే విషయమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో స్పష్టముగా తెలియజేసారు. వారు (అ) మరల ఇట్లనిరి. " నా వారని అనబడేవారు, నా బైఅత్‌లో చేరిన వారి సంస్కరణ జరగనిచో, అల్లాహ్ తఆలా అతని ప్రవక్త బోధన ప్రకారము జీవితము గడపనిచో బైఅత్ చేయుట వ్యర్థమగును. " (మవాహిబుర్రహ్మాన్, రూహానీ ఖజాయిన్ సంపుటి 19,పుట 276) (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 142, మల్ఫూజాత్ సంపుటి 10, పుట 334)

ఈ వాస్తవికతను అర్థము చేసుకొని దానిని పాటించుటకు అన్ని విధాలుగా ప్రయత్నించినప్పుడే మనం అహ్మదీయులగుట వలన ప్రయోజనము కలుగును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి.

" విధేయత చూపడం చిన్న విషయము, సామాన్యమైన విషయము కాదు. ఇది కూడ ఒక మరణంతో సమానం." (మల్ఫూజాత్ సంపుటి 4,పుట 74, అనుబంధము, ఎడిషన్ 1985) " పూర్తి స్థాయిలో విధేయత కనబర్చని వ్యక్తి ఈ జమాఅత్‌కు తలవంపులు తెచ్చువాడగును. " ( మల్ఫూజాత్ సంపుటి 4, పుట 74,ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

మరల వారిట్లనిరి. " నేను అనేక సార్లు ఈ విషయాన్ని నా జమాఅత్ వారికి తెలియపర్చాను. బైఅత్ వాస్తవికతను గ్రహించనంత వరకు మీరు కేవలం బైఅత్‌పైనే భరోసాను పెంచుకోకండి. అప్పటి వరకు మోక్షం లేదు" (మల్ఫూజాత్ సంపుటి 4, పుట 232-233, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఇస్లాం నిజమైన బోధనను అర్థము చేసుకొని దానిని పాటించుటకు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతో వస్సలాం బైఅత్‌లో చేరి దాని హక్కును నెరవేర్చు అవకాశమును, ఎల్లప్పుడు ఖిలాఫత్ పట్ల పరిపూర్ణమైన విధేయతను కల్గి ఉంటు ఖిలాఫత్‌తో అనుబంధమును పెంచుకొనుటకు , ఖలీఫా గారి ఆదేశాలను మనస్పూర్తిగా, సంపూర్ణ విధేయతతో ఆచేరించు భాగ్యమును అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! (ఆమీన్)


## ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

(2వ పేజి తరువాత)

మీ అల్లాహ్ యందు ఏ ఏ మహిమలు గలవో మీరింత వరకు ఎరుగరు. ఒకవేళ మీరు తెలుసుకున్నచో ప్రపంచము కొరకు మీరు ఏ రోజు దు:ఖించరు. ఒక నిధి గల సంపన్నుడు ఒక పైసా పోయినచో ఏడ్చునా? విలపించునా? వినాశనమగునా?. ప్రతి అవసరమును అల్లాహ్ తీర్చునని, అతడే ఒక గొప్ప నిధియని మీరెరిగినచో ప్రపంచ సంపదల కొరకు మీరిట్లు చేయుదురా?. అల్లాహ్ ఒక ప్రియమైన నిధి. అడుగడున మీకతడు సహాయపడును. అతడు లేనిది మీరు లేరు, మీ ఆస్తి పాస్తులు, మీ ఉపాయయుక్తులు అన్ని వ్యర్థములే. కనుక అతనిని గుర్తించుము, ఆదరించుము. ఇతర జాతుల వారి ననుసరించకుము. వారు పూర్తిగా సాధనాలపై ఆధారపడి యున్నారు. సర్పము మట్టి తిన్నట్లుగా వారు కూడ ప్రాపంచికమనే మట్టిని తిన్నారు. అంతేగాకా రాబంధువులు, కుక్కలు చచ్చిన మాంసంను తిన్నట్లుగా వారు కూడ మృత మాంసంను తినుటకు అలవాటు పడిపోయారు. వారు అల్లాహ్‌కు చాలా దూరమైపోయారు. మానవులను పూజించిరి, పంది మాంసంను ఆరగించిరి. మద్యపానంను నీటి వలె సేవించిరి. పరిధులు దాటి ప్రాపంచిక పరికరాలపై ఆధారపడినందున, దేవుని నుండి శక్తులను వేడుకోనందున వారు మృత్యువాత పడిరి. గూటి నుండి ఎగిరిపోయిన పావురము వలే వారిలో నుండి ఆత్మలు వెళ్ళిపోయినవి. వారిలో ప్రాపాంచిక వ్యామోహము బలపడినది. ఆ వ్యామోహము వారి అంతరగమును పూర్తిగా నాశనము చేసినది. కనుక మీరు ఆ రుగ్మతలతో భయపడుము. అవసర నిమిత్తము ప్రాపాంచిక సాధనాలను ఉపయోగించుటను నేను తప్పు పట్టడం లేదు. కాని మీరు ఇతర జాతుల వలే ప్రాపాంచిక వ్యామోహములో పూర్తిగా మునిగిపోవుటను మరియు పరికరాలను సృష్టించిన అల్లాహ్‌ను విస్మరించుటను తప్పుబట్టుచున్నాను. ఒకవేళ మీకు కన్నులున్నచో సర్వమండలమంతయు మీకే అల్లాహ్‌యే కనిపించును. ఇతరములన్ని అశాశ్వితములు. అతడు కోరనిచో మీరు మీ చేతులను దగ్గరకు గాని, దూరము గాని చేయలేరు. ఒక నిర్జీవుడు ఈ విషయముపై పరిహసించును. ఒకవేళ అతడు మరణించినచో ఎంత బాగుండును. అతని పరిహాసముకన్న అదే అతనికి ఉత్తమమగును. జాగ్రత్తా! ఇతర జాతులను చూచి మీరు వారితో పోటీ పడకుము. వారు ప్రపంచ పథకాల యందు చాలా ప్రగతిని పొందినారని భావించి మనము కూడ వారినే అనుసరించెదమని వారి అడుగుజాడలో నడుచుటకు ప్రయత్నించకుము. వినుము! మిమ్ము తనవైపు ఆహ్వానించు అల్లాహ్ పట్ల వారు ఏమరుపాటుగా, అజ్ఞానముగా ఉన్నారని తెలుసుకొనుము. వారి దేవుడెవరు?. కేవలం ఒక మానవ మాత్రుడు మాత్రమే. అందుకే వారు విస్మరించబడిరి. ప్రపంచ కార్యకలాపాల నుండి, ఆర్జితాల నుండి నేను మిమ్ములను అడ్డుకోవడం లేదు. కాని ప్రపంచమునే సర్వస్వమని భావించు వారిని మీరు అనుసరించకుము. మీరు తలపెట్టు కార్యము ప్రాపాంచికమున దైనను, ధార్మికమున దైనను శక్తి, సామార్థ్యములను అనుగ్రహించమని అల్లాహ్‌ను యాచించు పరంపరను కొనసాగించవలెను. కేవలం నోటితో పదాలను ఉచ్చరించకుండా శుభములన్నియు ఆకాశము నుండే చేకూరునను గట్టి నమ్మకమును కలిగియుండుము. నీవు చేయనారంభించు ప్రతి కార్యమునకు, ప్రతి కష్టనివారణకు ముందు ఎలాంటి యుక్తులు చేయకుండా ద్వారములను మూసివేసి దేవుని ఆస్థానములో మోకరిల్లి నాకు ఈ సమస్య ఎదురైనది, నీ అనుగ్రహముతో ఈ సమస్యకు పరిష్కారము చూపమని వేడుకున్నచో అప్పుడు పరిశుద్ధ ఆత్మ నీకు సహాయము నందించును. మీ ఊహకందని మార్గములను అతడు మీపై తెరుచును. అప్పుడు నీవు సన్మార్గుడవని లిఖించబడును. మీ ప్రాణాలపై మీరు కనికరించుకొనుము. అల్లాహ్ తాలాతో పూర్తిగా అనుబంధమును తెంచుకొని, ఎల్లప్పుడు పరికరాలనే సర్వస్వమని నమ్ముకొని, చివరికి శక్తిని ప్రసాదించమని అల్లాహ్‌ను అడుగుటకు నోటితో ఇన్షా అల్లాహ్ అని పలుకని వారిని అనుసరించకుము. మీ యుక్తులన్నింటికి అల్లాహ్‌యే మూలమని గ్రహించుటకు అల్లాహ్ తాలా మీ కన్నులను తెరుచుగాకా!. దూలము పడిపోయినచో వాసములు ఇంటి కప్పును ఆపగలవా?. అలా ఎన్నడు జరుగదు. ఒక్కసారిగా కుప్పగా కూలిపోవును. అలాంటి సమయంలో ఎన్నో ప్రాణాలు పోవుటకు అవకాశముండును. ఆ విధముగానే అల్లాహ్ సహాయసహకారములు లేనిదే మీ యుక్తులు పనిచేయవు. ఒకవేళ మీరతనిని సహాయము నార్జించనిచో, శక్తి ప్రసాదించమని అతనిని వేడుకొనుటను అలవర్చుకొననిచో మీకు ఎలాంటి సాఫల్యము లభించదు. చివరికి ఎంతో విచారముతో మరణించెదరు. వాస్తవానికి మీ సంపూర్ణమైన, శక్తి మంతుడైన అల్లాహ్‌ను ఇతర జాతులు గుర్తించకున్నను అవి ఎందుకు అభివృద్ధి చెందుచున్నాయని మీరు ఆలోచించకుము. ఇందుకు సమాధానం ఏమనగా, అవి అల్లాహ్‌కు దూరమైనందులకు ప్రాపంచిక పరీక్షలను ఎదురు కొనుచున్నవి. కొన్ని సార్లు అల్లాహ్ ఈ విధముగా కూడ పరీక్షిస్తాడు. ఎవరైతే అల్లాహ్‌ను వీడి, ప్రాపంచిక భోగాభాగ్యాలపై ఆకాంక్షను పెంచుకొని, ప్రాపంచిక ఐశ్వర్యాలను ఆశించెదరో అట్టి వారి కొరకు ప్రాపంచిక ద్వారములు తెరువబడుతాయి. కాని ధార్మిక పరంగా అట్టి వ్యక్తులు దిగంబరులుగా, నిరాధారులుగా మిగిలిపోతారు. చివరికి ప్రాపంచిక కోరికలతోనే మరణిస్తారు. అలా వారు ఒక శాశ్వత నరకంలో పడవేయబడుదురు. మరి కొన్ని సందర్భాలలో అస్వార్థక స్థితిలోనే ఉంచబడి పరీక్షించబడుదురు. కాని ఈ చివరి పరీక్ష మొదట పరీక్షవలే భయంకరముగా ఉండదు. ఎందుకనగా మొదట పరీక్షించబడు వారు గర్వితులై ఉందురు. మొత్తానికి ఈ ఇరు వర్గీయులు మఘ్‌జూబి అలైహిం (దైవాగ్రోషమునకు గురైనవారి) పరిధిలోకే వస్తారు. సత్యానందమునకు మూలాధారము అల్లాహ్‌యే. అట్టి జీవాత్ముడు, శాశ్వితుడైన దైవం పట్ల ప్రజలు ఏమరుపాటుగా ఉన్నారు. ఒక రకముగా పూర్తి అజ్ఞానములో ఉన్నారు. అతని నుండి ముఖములు త్రిప్పుకొని ఉన్నారు. అలాంటప్పుడు వారికి స్వచ్ఛమైన ఆనందము ఎక్కడి నుండి లభించును. ఈ రహస్యమెరిగిన వారు ధన్యులు. ఈ రహస్యమెరుగని వాడు నాశనమొందును. అదే విధముగా మీరు వేదాంతులను అనుసరించకుడు. వారిని గౌరవ దృష్టితో చూడకుము. ఇవన్నియు అవివేక కార్యములు. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్ నందు మీకు చూపినదే సత్యవేదాంతము. ఈ ప్రాపంచిక వేదాంతమును ప్రేమించువారు నాశనమగుదురు. స్వచ్ఛమైన జ్ఞానమును, వేదాంతమును అల్లాహ్ తాలా గ్రంథములో అన్వేషించిన వారే సఫలీ కృతులగుదురు. అవివేక మార్గాలను ఎందుకు అనుసరిస్తున్నారు?. అల్లాహ్‌కు తెలియదని మీరతనికి విషయములు నేర్పుదురా?. మీకు సన్మార్గమును చూపెదరని భావించి అంధుల వెనుక పరుగెత్తుదురా?. ఓ అవివేకులారా! స్వయముగా వారే అంధులైనచో మీకు వారెలా సన్మార్గమును చూపెదరు. మీతో వాగ్దానం చేయబడిన స్వచ్ఛమైన వేదాంతము పరిశుద్ధ ఆత్మ ద్వారా లభించును. ఇతరులకు అవగాహన లేని పవిత్రమైన బోధనల వరకు మీరు పరిశుద్ధ ఆత్మ ద్వార మాత్రమే చేరుకొందురు. ఒకవేళ స్వచ్ఛతతో కోరుకున్నచో చివరికి మీకది లభించును. అప్పుడు మనస్సుకు నూతనొత్తేజమును, ఒక నూతన జీవితమును ప్రసాదించునవి మరియు నమ్మకమనే ఉన్నత శిఖరము వరకు చేర్చునవి ఈ బోధనలేనని మీరు అర్థం చేసుకుందురు. చచ్చిన మాంసమును తినువాడు మీకెలా పరిశుభ్రమైన ధర్మబద్ధమైన అహారమును తెచ్చును?. వారు స్వయముగా అంధులైనప్పుడు మికెలా

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

మార్గమును చూపెదరు?. పవిత్ర వివేకములన్నియు ఆకాశము నుండే వచ్చును. అలాంటప్పుడు నీవు ప్రాపంచికుల వద్ద ఏమి వెతుకుచున్నావు. ఎవరి ఆత్మలు ఆకాశము వైపునకు వెళ్ళునో వారే వివేకములకు అర్హులగుదురు. స్వతాహా తృప్తి చెందని వారు మిమ్ములనేలా తృప్తి పర్చెదరు. అందుకు ముందుగా స్వచ్ఛత మరియు హృదయ శుద్ధి తప్పనిసరిగా అలవర్చుకోవలెను. ఆ తరువాతయే ఇవన్నియు మీకు లభించును.

గతంలో దేవుని సువార్త వాణి అవతరించేది. ఇప్పుడు అవతరించడం లేదని, (8) పరిశుద్ధ ఆత్మ పూర్వ కాలములోనే అవతరించినది, నేటి కాలంలో అవతరించడం లేదని మీరు భావించకుడు. నేను మీకు తెల్పు సత్యమేమనగా అన్ని ద్వారములు మూయబడినను పరిశుద్ధ ఆత్మ అవతరించు ద్వారము మాత్రము ఎన్నటికి మూయబడదు. మీరు మీ హృదయపు ద్వారములు తెరచి ఉంచుము. ఫలితముగా అతడు అందులోకి ప్రవేశించును. పైగా మీరు స్వయముగా సూర్యునితో దూరముగా ఉంటూ దాని కిరణములు చొరబడు కిటికిని మూసుకొనుచున్నారు. ఓ మూర్ఖులారా! లెమ్ము! ఆ కిటికిని తెరువుము. అప్పుడే సూర్యుడు మీ హృదయములోకి ప్రవేశించును. నేటి కాలములో అల్లాహ్ తాలా ప్రాపంచిక అనుగ్రహముల మార్గములను మూసివేయకుండా మీ కోసం అధిక మార్గములను తెరచినాడు. నేడు మీకు అత్యవసరమున్న ఆకాశపు శుభముల మార్గములను అతడు మూసివేసినాడని మీరు భావించుచున్నారా?. అలా ఎన్నడు జరుగదు. పైగా ఎంతో స్పష్టముగా ఆ ద్వారములు తెరువబడ్డాయి. ఫాతిహా ఆధ్యాయములో అల్లాహ్ తాలా మీకు నేర్పిన బోధనల ప్రకారము గత అనుగ్రహపు ద్వారములన్నింటిని అతడు మీ కొరకు తెరచినాడు. అలాంటప్పుడు వాటిని స్వీకరించుటకు మీరు ఎందుకు నిరాకరిస్తున్నారు. స్వయముగా మీ వరకు చేరు చెలిమను మీరు కోరుకొనుము. పాల కొరకు తల్లడిల్లు పాప వలే మీరు కూడ విలపించుము. అప్పుడే పాలు చను పానముల వలే దొర్లును. అనుగ్రహ అర్హులుగా మారినప్పుడే మీరు అనుగ్రహింప బడుదురు. ఆవేదనతో విలపించుము ఫలితముగా సంతృప్తి పొందెదరు. నిరంతరము విలపించుము ఫలితముగా ఒక చెయ్యి మిమ్ములను పట్టుకొనును. అల్లాహ్ మార్గము ఎంతో కష్టతర మార్గము. మరణించు సంకల్పముతో ఆ గుండంలోకి దిగిన వారికి, అగ్నియే ప్రియమైనదని వారి హృదయాలలో నిర్ణయించుకొను వారికి అది సులభతరమగును. వారు తమ దైవం కొరకు ఆ అగ్నిలో కాలిబూడిద అగుటకు సిద్ధపడుదురు. ఆపై తమను వారు ఆ అగ్నికి ఆహుతి చేసుకొందురు. చివరికి వారు దానిని ఒక స్వర్గముగా పొందెదరు. ఈ విషయమునే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. వ ఇన్ మిన్కుం ఇల్లా వారిదుహా కానా అలా రబ్బిక హత్మన్ మఖ్జియన్ (మరియమ్: 72) అనగా ఓ మహాత్ములారా! పవిత్రులారా! నరకపు అగ్ని నుండి ప్రయణించకుండా మీలో ఎవరు ఉండరు. కాని అల్లాహ్ కొరకు ఎవరైతే తమను అగ్నికి ఆహుతి చేసుకొందురో వారే ముక్తిని పొందెదరు. కాని ఎవరైతే తమ తుచ్ఛ కోరికల కోసం అగ్నిలో ప్రవేశించెదరో వారిని ఆ అగ్ని కాల్చి బూడిది చేయును. అల్లాహ్ కొరకు తమ తుచ్ఛ కోరికలతో పోరాడు వారు ధన్యులు. కాని తమ తుచ్ఛ కోరికల కోసం అల్లాహ్‌తో పోరాడు వారు, అతనికి అనుగుణముగా నడుచుకోని వారు అధములు.

**124వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్**

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

తన మనోవాంచల కొరకు దేవుని ఆదేశములను ప్రక్కకు పెట్టు ఏ వ్యక్తి కూడ ఆకాశము నందు ప్రవేశించలేడు. కావున పవిత్ర ఖుర్ఆన్‌లోని ఏ చుక్క, ఏ బిందువు కూడ మీకు వ్యతిరేకముగా సాక్ష్యమివ్వకుండా ఉండుటకు ప్రయత్నించుము. పొరపాటున వాటి వలన నీవు పట్టుబడకూడదు. ఎందుకనగా ఒక చిన్న తప్పు కూడ శిక్షకు అర్హులను చేయును. సమయం తక్కువగా ఉన్నది వయస్సుపై బడుతుంది. కావున వడివడిగా అడుగులు వేయుము. సాయంకాలం సమీపంలో ఉన్నది. నీవు సమర్పించు దానిని పదే పదే పరిశీలించుకొనుము. పొరపాటున కూడ ఏమి మిగిలిపోకుండా చూసుకొనుము. మాటల గారడి లేదా నిరుపయోగ, నిష్ప్రయోజమైనది, రాజ దర్బారులో సమర్పించుటకు అనర్హత గలది కాకుండా చూసుకొనుము.

మీలో కొందరు హదీసులను పూర్తిగా నమ్మరని నేను విన్నాను. ఒకవేళ వారు అలా చేయుచున్నచో వారు పెద్ద తప్పిదము చేయుచున్నారు. ఇలా చేయమని నేను మీకు సూచించడం లేదు. మీ మార్గదర్శనమునకై అల్లాహ్ మీకు మూడు వరములను ప్రసాదించినాడని నా విశ్వాసం. వాటిలో మొదటిది పవిత్ర ఖుర్ఆన్. (9) దీనిలో అల్లాహ్ ఏకత్వం, అతని వైభవము, గొప్పదనమును గూర్చి చర్చించబడినది. యూదులు క్రైస్తవుల మధ్య గల భేదాభిప్రాయాల పరిష్కారము కూడ ఇందులో చూపబడింది. మరియమ్మ కుమారుడైనా ఏసు సిలువ ద్వారా మరణించబడ్డాడు. కావున అతడు శాపగ్రస్థుడు. ఇతర ప్రవక్తల వలే వారు ఉన్నత స్థాయిని పొందలేదనునది వారి తప్పిదములలో, భేదాభిప్రాయాలలో ఒకటి. అదే విధముగా పవిత్ర ఖుర్ఆన్‌లో నీవు అల్లాహ్‌ను కాకుండా మరెవ్వరిని ఆరాధించకుమని తెలుపబడింది. మానవులను గాని, జంతువులను గాని, సూర్య చంద్రులను గాని, నక్షత్రాలను గాని, మరే ఇతర మాధ్యమాలను గాని, మీ అంచంచల కోరికలు గల మనస్తత్వమును గాని. కావున మీరు జాగ్రతపడుడు. దేవుని బోధనలకు గాని, పవిత్ర ఖుర్ఆన్ మార్గదర్శనమునకు గాని విరుద్ధముగా ఒక్క అడుగైనా వేయకుము. ఎవడేని పవిత్ర ఖుర్ఆన్‌లోని 700 ఆదేశాలలో ఏ ఒక్క చిన్న ఆదేశమునైనా విడిచిపెట్టినచో వారు విముక్తి ద్వారమును తమ చేతులారా తమపై మూసుకొను వారగుదురని నేను మీకు నిజమును తెల్పుచున్నాను. స్వచ్ఛమైన, సంపూర్ణమైన మోక్ష మార్గములను పవిత్ర ఖుర్ఆన్ చూపినది. మిగిలనవన్నియు దాని ఛాయలే. కనుక మీరు ఖుర్ఆన్‌ను శ్రద్ధతో ఏకాగ్రతతో చదువుము. దానిని అమితముగా ప్రేమించుము. ఎంతగాననగా మీరు ఎవరిని ప్రేమించని విధముగా దానిని ప్రేమించుము. (తదుపరి సంచికలో చదువుము).


**హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము**

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్యా జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌఊద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609
email: javidashu123@gmail.com

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 29 NOV 2018 Issue No. 48

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర.

**" నబీయోంక సర్దార్ " పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.**

**హజ్జతుల్ విదా- ఆం హజ్రత్ సల్లం ప్రసంగము.**

ప్రస్థానము 9వ సంవత్సరములో హుజూర్ (స) మక్కా వెళ్ళి హజ్ చేసిరి. ఆ రోజు పవిత్ర ఖుర్ఆన్‌లోని ఈ సూక్తి వారిపై అవతరించెను.

**"అల్ యౌమ అక్మల్తు లకుం దీనకుం వ అత్మమ్తు అలైకుం నిఅమతి వ రజియీతు లకుం ఇస్లామ దీన.**" ( మాఇదా: 4)

అనగా ఈనాడుమీ కొరకు మీ ధర్మమును సమగ్ర మొనర్చితిని. నేను చేయవలసిన ఉపకారమునంతయు నేను చేసితిని. ఇస్లాంను మీ కొరకు ధర్మముగా నేను ఎన్నుకొంటిని.

ముజ్‌దల్ఫ మైదానంలో హజ్ కొరకు అందరు సమావేశమగు చోట వారు ఈ సూక్తిని పెద్దగా చదువి వినిపించిరి. ముజ్‌దల్ఫ నుండి తిరిగి వచ్చిన తరువాత వారు హజ్ నియమముల ప్రకారం మనాలో విడిది చేసిరి. జుల్ హజ్జ 11న ముస్లిములందరి సమక్షంలో వారు ఈ క్రింది విధముగా ప్రసంగించిరి.

" ఓ ప్రజలారా! నా మాటలను శ్రద్ధగా వినుము. ఈ సంవత్సరము తరువాత నేను మీ ముందు ఈ మైదానములో నిలబడి ప్రసంగం చేయుదునా లేదా అను విషయం నాకు తెలియదు. అల్లాహ్ మీ ప్రాణాలను, ధనమును, ప్రళయ దినము వరకు పరస్పర దాడుల నుండి రక్షించెను. అల్లాహ్ ప్రతి వ్యక్తికి వారసత్వంలో హక్కు కల్పించెను. కావున ఇతర వారసుని హక్కును హరించే మరణాదేశము చెల్లుబాటు కాదు. ఏ ఇంట్లో జన్మించిన బాలుడు ఆ ఇంటివాడే అనబడును. ఎవడైనా అక్రమ సంబంధము పేరున ఆ బాలుని కొరకు దావా చేసినచో అతడే చట్టరీత్యా శిక్షార్హుడగును. ఎవడైనా ఒక వ్యక్తిని అసత్యముగా తన తండ్రి, సంరక్షకుడని ప్రకటించినచో అతనిపై అల్లాహ్, దేవదూతల, ప్రజల శాపము పడును. ఓ ప్రజలారా! మీ భార్యలపై మీరు హక్కులు కల్గి ఉన్నట్టే మీ భార్యలు కూడ మీపై కొన్ని హక్కులు కల్గి ఉన్నారు. వారిపై మీకు ఉన్న హక్కు ఏమనగా సమాజములో భర్తల గౌరవము భంగపడే విధంగా వారు అశ్రద్ధ, అక్రమ పద్ధతులలో నవడకూడదు. వారు అలా చేసినచో మీరు (పవిత్ర ఖుర్ఆన్ ఆదేశాను సారము పూర్తిగా విచారణ జరిపిన తర్వాత న్యాయ వ్యవస్థ ద్వారా) వారిని శిక్షించవచ్చును. కాని ఇందులో కూడ కౄరత్వమును ప్రదర్శించరాదు. కుటుంబ మర్యాద, భర్తల గౌరవమును మంట గలిపే ఏ కార్యము వారు చేయనిచో మీ సామర్థ్యం మేరకు వారికి ఆహారము, దుస్తువుల ఏర్పాటు మీరు చేయవలెను. జాగ్రత్తగా గుర్తుంచుకొనుము!.మీ సతీమణుల పట్ల మీరు ఎల్లప్పుడు సత్ప్రవర్తనతో వ్యవహరించుము. ఎందుకనగా అల్లాహ్ వారి పర్యవేక్షణను మీకు అప్పగించెను. స్త్రీ వ్యక్తిత్వముగా బలహీనమైన జాతి. తన హక్కులను తానే రక్షించుకోలేదు. మీరు వారిని వివాహమాడిన తరువాత అల్లాహ్ మిమ్ములను వారి హక్కులకు బాధ్యులను చేసెను. అల్లాహ్ విధించిన చట్టము ప్రకారము మీరు వారిని తమ ఇంటికి తీసుకొచ్చిరి. (కావున ఆ బాధ్యతను అగౌరవ పర్చకుము. స్త్రీల హక్కులను చెల్లించుటకు సదా శ్రద్ధ వహించుము) ఓ ప్రజలారా! మీ ఆధీనములో ఇంకా కొందరు యుద్ధ ఖైదీలున్నారు. మీరు తినునదే వారికి తినిపించుము. మీరు ధరించునదే వారికి ధరింపజేయుము. వారు ఏదైనా తప్పు చేసినచో మీరు క్షమించలేని స్థితిలో ఉంటే వారిని మరొకరికి విక్రయించుము. వారు దైవ దాసులు, వారిని హింసించుట ఎట్టి పరిస్థితిలోను తగదు. నేను మీకు చెప్పుచున్న విషయాలను అతి శ్రద్ధగా విని, గుర్తుంచుకొనుము. ప్రతి ముస్లిం మరొక ముస్లింనకు సోదరుడు. మీరందరు ఒకే స్థాయి వారు. మీరు మానవులందరు ఏ జాతికి, ఏ స్థాయికి చెందినను మానవత్వ రూపంలో మీరందరు సమానులే. ఇట్లనుచు తమ రెండు చేతులను పైకి లేపి రెండు వ్రేళ్ళను కలిపి ఈ వ్రేళ్ళు సమానముగా ఉన్నట్లే మానవులైన మీరందరు పరస్పరం సమానులే. పరస్పరం మీరు ఆధిక్యము, విశిష్టత ప్రదర్శించు హక్కు మీకు లేదు. పరస్పరం మీరు సోదరులు. ఆ తరువాత ఇట్లనిరి. ఇది ఏ మాసమో మీకు తెలుసా? ఇది ఏ ప్రాంతమో మీకు తెలుసా? నేడు ఏ దినమో మీకు తెలుసా?. ప్రజలు ఇట్లనిరి. ఇది పవిత్ర మాసం, ఇది పవిత్ర ప్రాంతము. నేడు హజ్ పర్వ దినము. ప్రతి సమాధానము తర్వాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరి. ఈ మాసము పవిత్రమైనట్లే , ఈ ప్రాంతము పవిత్రమైనట్లే, ఈ దినము పవిత్రమైనట్లే అల్లాహ్ ప్రతి మానవుని ప్రాణమును, ధనమును, కూడ పవిత్రముగా నిర్ణయించెను. ఈ నెల, ప్రాంతము, దినమును కించపరచిన విధముగనే ఒకరి ప్రాణము, ధనముపై దాడి చేయుట అవమాన పర్చటమే అనబడును. ఈ ఆదేశము ఈ రోజు, రేపటి వరకే పరిమితం కాదు. మీరు అల్లాహ్‌తో కలిసే రోజు వరకు కొనసాగును. మరల ఇట్లనిరి. నేడు నేను మీకు బోధించుచున్న ఈ విషయములను ప్రపంచ నలుమూలల వరకు అందించుము. ఎందుకనగా నేడు ప్రత్యక్షముగా నాతో వింటున్న వారి కంటే నాతో వినలేని వారు ఎక్కువ పాటించే అవకాశము గలదు. "

మానవ జాతి అభివృద్ధి, శాంతి పట్ల, స్త్రీలు, బలహీనుల హక్కుల గురించి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఎటువంటి ప్రత్యేక శ్రద్ధ కలిగివుండిరో ఈ సంక్షిప్త ప్రసంగం స్పష్టము చేయును. ఇప్పుడు తనువు చాలించే సమయం సమీపించుచున్నదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం భావించుచుండిరి. వారి జీవితములోని కొన్ని రోజులు మాత్రమే మిగిలినట్లు బహుశా అల్లాహ్ వారికి తెలిపియుండెను. ఆది నుండి పురుషుల వద్ద బానిసలుగా జీవితము గడుపుచున్న స్త్రీల హక్కులను భద్రపరచనిదే ఈ లోకమును వదిలి పోవుటను వారు ఇష్టపడలేదు. బానిసలు అనబడే యుద్ధ ఖైదీలు వివిధ రకాల హింసలు, దౌర్జన్యములకు గురవుచుండిరి. కనుక వారి హక్కులకు రక్షణ కల్పించనిదే ఈ లోకము నుండి పోవుటకు వారు ఇష్టపడలేదు. మానవులలో పరస్పర భేదము, ప్రత్యేకత మానవులలో కొందరిని ఆకాశమునకు ఎత్తితే మరి కొందరిని పాతాళములో పడవేయుచు జాతులు, దేశముల మధ్య భేదము, యుద్ధమును పుట్టించి కొనసాగించు ఈ భేదము, ప్రత్యేకతను అంతము చేయనిదే వారు ఈ ప్రపంచమునకు వీడ్కోలు చెప్పదలుచుకోలేదు.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz